18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

సోమవారం | 14 ఏప్రిల్ 2025 | పేజీలు 09


## అంగరంగ వైభవంగా
# సంగమేశ్వర స్వామి పార్వేట ఉత్సవం..

### సిఐ రాజు ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు...



**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం రాత్రి పారవేట ఉత్సవం, పరుష భక్తులతో స్వామివారి ఆలయ ప్రాంగణమంతయు కిటకిటలాడినది జిల్లా నలమూలాల నుండే కాక పక్క రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుండి భక్తులు తండోపతండాలుగా కదిలి వచ్చి శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వాముల వారిని దర్శించుకుని భక్తులు మొక్కులు స్వాముల వారికి సమర్పించడం అయినది, శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి ఆదివారం పరుసు సందర్భంగా ఆణి ముత్యాలు పౌరాణిక నాటకము దేవాదాయ శాఖ వారిచే నాటకముల ప్రదర్శించబడినది, ఈ సందర్భంగా కూడేరు పోలీస్ స్టేషన్ అప్ గ్రేడ్ సిఐ రాజు ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు

మిగతా 4లో

# ముగ్గురు దుర్మరణం

- జాతీయ రహదారి రక్తసిక్తం
- ఆటోను ఢీకొన్న ఐచర్ వాహనం
- ప్రమాదంలో ముగ్గురు మృత్యువాత
- మరో ఇద్దరి పరిస్థితి విషమం
- ఇద్దరిని బెంగళూరుకు తరలింపు
- మరో ఏడు మంది హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.



## ధనాపురం హైవే వద్ద
# ఘోర రోడ్డు ప్రమాదం..

**పరిగి మేజర్ న్యూస్:** రోడ్డు ప్రమాదాల్ని నివారించేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నప్పటికీ కొందరి నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. కాగా శనివారం రాత్రి తెల్లవారుజామున ప్రమాదంలో నలుగురు



వ్యక్తులు మృతి చెందిన ఘటన పరిగి మండలంలో చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే శ్రీ సత్య సాయి జిల్లా శిర బి కొడికొండ చెక్పోస్ట్ హైవే(544ఈ) పరిగి ధనాపురం మధ్యలో ఆదివారం తెల్లవారుజామున 4: 30నిమిషాలకు ఆగివున్న ఆటోను వెనుక నుంచి ఢీకొనడంతో 14 మంది ఆటోలో ప్రయాణిస్తున్నారు అందులో ముగ్గురు చనిపోయారు. మరో 7 మంది గాయపడ్డారు హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆంజనేయ రెడ్డి అతని భార్య ప్రమీలమ్మ పరిస్థితి విషమించడంతో బెంగళూరుకు తరలించారు. ముగ్గురు క్షేమంగా బయట పడ్డారు. పౌర్ణమి సందర్భంగా హిందూపురం మండలం కొటిపి చౌడేశ్వరి దేవాలయంలో రాత్రి పౌర్ణమి నిద్ర చేసి అనంతరం రోద్దం మండలం దొడగట్ట స్వగ్రామానికి తిరిగి ప్రయాణంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఆదిలక్ష్మమ్మ(65) సకమ్మ(60) అలివేలమ్మ(45) మరణించారు.

మిగతా 3లో



## పల్లెల ప్రగతికి
# పాటుపడతా

### గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**పామిడి, మేజర్ న్యూస్:** గుంతకల్లు నియోజకవర్గంలోని పల్లెల ప్రగతికి పాటుపడతానని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. మండలంలోని రామగిరిలో ఆదివారం టీడీపీ మండల ఇంఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎన్డీయే ప్రభుత్వంలో పల్లెలు ప్రగతి బాటలు పట్టాయన్నారు. వైసీపీ హయాంలో రోడ్లపై గుంతలు పూడ్చిన పాపాన పోలేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఎద్దులపల్లి, పాళ్యం, కత్రిమల గ్రామాల రోడ్లు వేశామన్నారు. రామగిరి గ్రామం రోడ్డుకు మరమ్మతులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో దేవరగట్టు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ గౌస్పీరా, చెరువు సంఘం ప్రెసిడెంట్ సుదర్శన్బాబు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఆనంద్, ఎంపీటీసీ మాజీ సభ్యులు జింకల సంజీవకుమార్ తదిత రులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా
# శ్రీ చిక్కణేశ్వర స్వామి రథోత్సవం



### మునుపెన్నడూ లేని విధంగా జన సందోహం



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండలం కేంద్రంలో వెలిసిన శ్రీ చిక్కనేశ్వర స్వామి రథోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా ఉదయాన్నే శ్రీ చిక్కనేశ్వర స్వామికి వివిధ అభిషేకాలు పూజలు నిర్వహించి మడుగు పేరు వద్ద ముగ్గులు వేసి బలిహారం సమర్పించి మడుగు తీరనిలాగారు. ఈ కార్యక్రమానికి రాయదుర్గం వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఆదివారం సాయంత్రం వేలాది మంది భక్తుల నడుమ ఓం నమశ్శివాయ అంటూ నినాదాలు చేస్తూ శ్రీ చిక్కనేశ్వర స్వామి రథోత్సవం పట్టణ ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. రథోత్సవానికి భారీ గజమాలలో అలంకరించి ప్రత్యేకంగా అలంకరించి పుష్పాలతో దేవాలయములోను ఆలయ ప్రాంగణంలో చూడముచ్చటగా అలంకరించారు. అనంతరం తీర్ధ ప్రసాదం వితరణ నిర్వహించారు. ఈ ప్రసాద కార్యక్రమంలో కొన్ని వేల మంది భక్తులు పాల్గొన్నారు. శ్రీ స్వామివారి ఉత్సవంకు కొన్ని వేల మంది భక్తులు తరలివచ్చారు.




## ఇంటర్ లో అత్యధిక మార్కులు సాధించిన గ్రామీణ విద్యార్థి మాళా పురం జయరాములు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : విడపనకల్లు మండలం మాళాపురం గ్రామానికి చెందిన కూలి రైతు వన్నూరుస్వామి ఈశ్వరమ్మ దంపతుల కుమారుడు జయ రాములు ఇంటర్మీడియట్ ఎంపీసీ లో 1000 మార్కుల కు గాను 885 మార్కులు సాధించాడు. కూలి కుమారుడు ప్రథమ శ్రేణి లో ఉత్తీర్ణుడు అయినందుకు మాళాపురం గ్రామ సర్పంచ్ కె. ఆశా లత, గ్రామ ప్రజలు అభినందించారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



పామిడి, మేజర్ న్యూస్: పట్టణంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ షీన 190 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో 106మందిని కంటి శస్త్ర చికిత్సకు ఎంపిక చేశారు. వీరందరికీ ఉచితంగా ఆపరేషన్ చేయనున్నట్లు ఆయుష్ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ తిరుపతి నాయ డు పేర్కొన్నారు. ఈ శిబిరానికి వచ్చిన రోగులకు, ఆసుపత్రి సిబ్బందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రఘువీర్, ఉపాధ్యక్షుడు పత్రా శ్రీనివాసులు, కోశాధికారి షెక్షావలి, జిల్లా చైర్పర్సన్ మురళీకృష్ణ, సహాయ కా ర్యదర్శి రోషన్ జమీర్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా రగ్బీ అసోసియేషన్ సెలెక్షన్ కమిటీ లో యర్రగుంట జయన్నకు చోటు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లా రగ్బీ అసోసియేషన్ సెలెక్షన్ కమిటీ లో యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ మరియు ( సమాజ సేవకుడు) టి జయన్న జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైనట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కమిటీలో సభ్యుడిగా అవకాశం కల్పించిన జిల్లా కమిటీ సభ్యులకు జయన్న ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని ఒక ప్రకటనలో తెలిపారు. రగ్బీ అనేది ఒక ఒలింపిక్ క్రీడ. క్రీడాకారుల్లో నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఇది ఒక మంచి అవకాశంగా ఉపయోగపడుతుందని చెప్పారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారిని పరామర్శించిన ఎంపీ పార్థసారథి



హిందూపురం మేజర్ న్యూస్ : సిరా, కొడికొండ హైవే పరిగి ధనాపురం మధ్య లో హిందూపురం కోటిపి చౌడమ్మ దేవస్థానానికి భజనకు వెళ్లి తిరుగు ప్రయాణంలో ఆదివారం తెల్లవారుజామున 4:30 గుర్తుతెలియని వాహనం ఆటో ను ఢీ కొనడంతో 14 మంది ఆటోలో ప్రయాణిస్తున్నారు. వారిలో ముగ్గురు చనిపోయారు. మరో 8 మంది హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వెంటనే విషయం తెలుసుకొన్న హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారథి, మున్సిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ వారిని పరామర్శించారు. క్షతగాత్రులను ప్రభుత్వం నుండి ఆర్థికంగా ఆదుకొనే విధంగా ఏర్పాటు చేస్తామని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు సతీష్ కుమార్, రాఘవేంద్ర, ఆయుబ్, టీడీపీ నాయకులు అమరనాథ్, వెంకటేష్ తదితరులు పరామర్శించారు.

### దళిత వాడల్లో కనీస సౌకర్యాల కల్పన కోసం...

## సామాజిక చైతన్య యాత్ర

### ఎస్ఎఫ్ఐ, ఐద్వా, కెవిపిఎస్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పర్యటన



ఉరవకొండ, మేజర్ న్యూస్ : స్వతంత్ర భారతావని స్వరాజ్యం సాధించి ఏడు దశాబ్దాలు గడచినా సమాజంలో అత్యధికంగా పేదల బతుకుల్లో ఎలాంటి మార్పులు రాలేదని, కనీస మౌలిక వసతుల కల్పనలకు వారు నోచుకోవడం లేదని, ఇప్పటిదాకా అధికారంలోకి వచ్చిన అన్ని ప్రభుత్వాలు సామాజిక న్యాయం గురించి మాట్లాడడమే తప్ప పేదలను ఆదుకున్న పాపాల పోలేదని కెపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు నల్లప్ప, ఐద్వా రాష్ట్ర కోశాధికారి సావిత్రి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిద్దు, ఉపాధ్యక్షులు తరిమెల గిరి, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు రంగారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఐక్య ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన జిల్లా వ్యాప్త జీపు జాత యాత్ర ఆదివారం ఉరవకొండకు చేరింది. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ దళిత గిరిజన సామాజిక వర్గాల కనీస సౌకర్యాల సాధన కోసం మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతుల సందర్భంగా ఎస్ఎఫ్ఐ, ఐద్వా, కెవిపిఎస్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో 2025 ఏప్రిల్ 11 నుంచి 14 వ తేదీ వరకు జిల్లా వ్యాప్త జీపు యాత్ర చేపట్టినట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాల్లో అత్యధిక లకు ఈనాటికి సొంత ఇల్లు లేని పరిస్థితులు ఉన్నట్లు గుర్తు చేశారు. కనీసం అర ఎకరం పొలం కూడా లేని కుటుంబాలు ఎన్నో ఉన్నాయని తెలిపారు. అధికారంలో ఉన్న పాలకులు ఆర్భాటాలతో ఇస్తున్న స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్ర నినాదాలు కేవలం ప్రచార ఆర్భాటాలకే పరిమితమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికీ తాగడానికి మంచి నీరు, రోడ్లు, మురికి కాలువలు, మరుగుదొడ్లు, వీధిదీపాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు, స్మశాన వాటికలు వంటి కనీస సౌకర్యాలు లేని పరిస్థితి దళితవాడలో ఉన్నట్లు తెలిపారు. ఒకవైపు మహిళలు, చిన్నారులు లైంగిక దాడులకు, అత్యాచారాలకు, వేధింపులకు బలవుతున్నా, వాటిని నియంత్రించాల్సిన ప్రభుత్వాలు నిద్రావస్థలో కాలం వెళ్లదీస్తున్నాయని చెప్పారు. విద్యార్థుల సంక్షేమ హాస్టళ్లకు మోక్షం కలగక అధ్వాన స్థితిలో ఉన్నాయని పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలలు కన్న సామాజిక న్యాయం అందనంత దూరంలో ఉన్నట్లు తెలిపారు. ఇలాంటి అనేక సమస్యలతో దళిత, గిరిజన, సామాజిక వర్గాల వారు అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. అలాంటి వాళ్ళ వద్దకు వెళ్లి వారు ఎదుర్కొంటున్న అవస్థలను తెలుసుకొని ప్రభుత్వాల చెవికెక్కించడమే ఈ యాత్ర ఉద్దేశమని ప్రజా సంఘాల నాయకులు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాలు శ్యామల, చంద్రిక, రామాంజునమ్మ, అశ్విని, కేయూపిఎస్ జిల్లా నాయకులు జీవరత్నం, రాజా, అక్కులప్ప, నాగేంద్ర, భీమేష్, సాయి, విజయ్, నందు, ప్రజా సంఘాల కార్యకర్తలు తరుణ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## చిచ్చు రేపిన ఫీల్డ్ అసిస్టెంట్ వ్యవహారం

### ఉరేసుకున వ్యక్తి ఆత్మహత్యాయత్నం

### జిల్లాలోని మామిడూరులో ఘటన

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్: జిల్లాలోని గుంతకల్లు నియోజకవర్గం గుత్తి మండలంలో ఉన్న మామిడూరులో ఎల్లప్ప అనే వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. అయితే ఈ అంశానికి సంబంధించి జిల్లా వ్యాప్తంగా తీవ్ర దుమారం రేగింది. గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ వ్యవహారంలో జరిగిన అంశానికి సంబంధించి తీవ్ర మనస్తాపం చెందిన ఎల్లప్ప గ్రామ శివారులోని రహదారిపై ఉన్న చెట్టులో ఉరేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ సంఘటనకు సంబంధించి గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ వ్యవహారానికి సంబంధించి ఏడు నెలల క్రితం ఎల్లప్ప కుమారుడైన గిరి, శ్రీనివాసులకు భారీ మొత్తంలో చేతులు మారి ఫీల్డ్ అసిస్టెంట్ గా నియమించారు. ఇటీవల వచ్చిన నూతన ఉత్తర్వులతో వారిని కాదని నిబంధనల ప్రకారం మరో ఫీల్డ్ అసిస్టెంట్ ను నియమించారు. దీంతో తాము డబ్బులు చెల్లించిన, ఏడు నెలలు విధులు నిర్వహించినప్పటికీ గ్రామంలో తమకు తలెత్తుకునే పరిస్థితి లేదని తీవ్ర మనస్థాపం చెంది ఆదివారం మధ్యాహ్నం గ్రామ శివారులో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో విషయం బయటికి రాకుండా హుటాహుటిన అనంతపురం నగర శివారులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి అతనిని తరలించారు. దీంతో ఈ అంశం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి ఇలా ప్రాణాల మీదికి తెస్తున్నారంటూ తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## బిడ్డకు పాలిచ్చు గది వినియోగించుకుంటున్న చిన్నపిల్లల తల్లులు

కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రంలో ప్రసిద్ధి కాంచిన శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి ఆలయంలో బిడ్డలకు పాలిచ్చు గదిని చిన్నపిల్లల తల్లులు సద్వినియోగం చేసుకుంటున్నారు. గత నెలలో అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న చేతుల మీదుగా బిడ్డలకు పాలు ఇచ్చి గదిని జిల్లాలో మొదటిసారిగా దేవాలయాల్లో ఏర్పాటు చేయడం జరిగింది. తొమ్మిది రోజులు పాటు ఆలయంలో జరిగి న బ్రహ్మోత్సవాలు, రథోత్సవం సందర్భంగా చాలామంది చిన్న పిల్లల తల్లులు పాల్గొనడం జరిగింది. ఈ గది ఏర్పాటు చేయడంపై మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో రెండు పశువులు మృతి



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం నియోజకవర్గం బొమ్మనహాళ్ మండలంలోని కురవళ్లి , చంద్రగిరి, ఏళంజి , కొత్తూరు తదితర గ్రామాల్లో శనివారం రాత్రి ఈదురు గాలులతో కూడిన భారీ వడగళ్ల వర్షం కురిసింది. కురవళ్లి గ్రామంలో ఓబులేసు ఇంటి ముందు ఉన్న టెంకాయ చెట్టు పై పిడుగు పడడంతో చెట్టు కాలిపోయింది. వర్షంలోనే కుటుంబ సభ్యులు మంటను నీటితో ఆర్పారు. అలాగే కొత్తూరు గ్రామంలో తన దొడ్డిలో కట్టేసిన ఎద్దు, ఆవు పిడుగుపాటుకు మృతి చెందినట్లు రుద్రయ్య అనే రైతు వాపోయారు. రెండు మూగజీవాలు మృతి చెందడంతో సుమారు లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.

## ఉపాధిహామి కూలీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిపిఐ డిమాండ్

### సిపిఐ తక్కళ్ళపల్లి గ్రామ కమిటి ఎంపిక



పుట్లూరు,మేజర్ న్యూస్ : పుట్లూరు మండలంలోని తక్కళ్లపల్లి గ్రామంలో సిపిఐ పార్టీ గ్రామ శాఖ సమావేశం సిపిఐ నాయకులు బాలు అధ్యక్షతన నిర్వహించినట్లు సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కళ్లపల్లి గ్రామంలో ప్రభుత్వాలు మారుతున్న అభివృద్ధి జరగడం లేదని విమర్శించారు.గ్రామంలోని ఎస్సీ కాలనీ ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు.కాలనీలో వెంటనే ప్రభుత్వం సీసీ రోడ్లు నిర్మించడంతో పాటు సైడు కాలువలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ కూలీలు చేసిన ఉపాధి హామీ పనులకు 8 వారాలు గడుస్తున్న ఉపాధిహామీ కూలీలకు కూలీ డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.పనుల కోసం ఇతర గ్రామాలకు పనులకు వలసపోయి తిరిగి వస్తున్నప్పుడు రోడ్డు ప్రమాదంలో అనేక మంది కూలీలు మృతి చెందారని వారి కుటుంబాలను ఆదుకోవాలని సూచించారు.

**నూతన సిపిఐ కమిటీ ఎంపిక....**:తక్కళ్లపల్లి గ్రామ సిపిఐ శాఖ నూతన కార్యదర్శిగా బాలు, సహాయ కార్యదర్శిగా నడిపి నారాయణ మరో 9 మంది సభ్యులతో కలిపి 11 మందితో గ్రామ శాఖను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు, రాజు,డీహెచ్ ఎమ్ యస్ మండల అధ్యక్షులు, పెద్దన్న, ఏఐవైయఫ్ మండల అధ్యక్ష,కార్యదర్శి, శివ, సురేంద్ర, నడిపి నారాయణ, అదినారాయణ,రాంబాబు, వెంకటేష్, బాల ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్షలకు వేళాయె..!

### కార్యాచరణ రూపొందించిన ప్రభుత్వం

### 2025 -26 సంవత్సరంలో జిల్లా లక్ష్యం 14,000

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** పంట బాగా పండాలంటే నేల ఆరో గ్యంగా ఉండాలి.. ఇందుకు నత్రజని, భాస్వరం, పొటాష్ తగు పరిమాణాల్లో ఉండాలి. అధిక రసాయనాలు వాడితే నేల చౌడు ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో భూసార పరీక్షల ద్వారా నేల స్వభావాన్ని అంచనా వేయొచ్చు. ఏ పోషకాలు క్షీణించాయో గుర్తించొచ్చు. తద్వారా ఏ పంటలు వేసుకోవాలో రైతులు నిర్ణయించుకోవచ్చు. ఇంతటి కీలకమైన భూసార పరీక్షలు గత ప్రభుత్వ హయాంలో అటకెక్కాయి. వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న కూటమి ప్రభుత్వం వచ్చే ఖరీఫ్ లో జిల్లాల వారీగా పరీక్షల నిర్వహణకు లక్ష్యాలను విధించింది. ముందు గానే రైతులకు నేల స్వభావం పై ఫలితాలు అందించి అందుకు అనుగుణంగా సాగు చేపట్టేలా ప్రణాళిక రూపొందించింది. మట్టి నమూనాల సేకరణ, తరలింపు, పరీక్ష ఫలితాలను రైతులకు చేర్చడానికి వ్యవసాయ శాఖ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసింది. అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో వాణిజ్య పంటల సాగుతో రసాయనక ఎరువుల వాడకం గణనీయంగా పెరిగింది. దీనివల్ల భూమి భౌతిక స్థితిలో అనేక మార్పులు వస్తున్నాయి. నేలలో సేంద్రియ కర్బనం తగ్గి గుల్ల బారే లక్షణాన్ని కోల్పోతోంది. డెల్టాలో మాగాణి భూముల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంది. ఎరువుల ధరలు పెరగడంతో జొన్న, మొక్కజొన్నకు యూరియా విచ్చలవిడిగా వాడడం వల్ల భూమి ఆరోగ్యం దెబ్బతింటోంది. ఆమ్ల గుణం ఉన్న నేలను సున్నంతో, క్షార గుణం ఉండే జిప్సంతో బాగు చేసుకోవచ్చు. సహజ సిద్ధంగా ఉన్న పోషకాల స్థాయిని బట్టి ఎరువుల మోతాదు నిర్ణయించవచ్చు. ఏ నెలలో ఏ పంట వేస్తే మంచి దిగుబడులు వస్తాయో తెలుసుకోవచ్చు.

**ఆర్ఎస్కే పరిధిలో నమూనాలు:!**

రైతు సేవా కేంద్రాల పరిధిలో మట్టి నమూనాలు పరీక్షించి ఫలితాలను రైతులకు ఇస్తామని తాడిపత్రి వ్యవసాయ సబ్ డివిజన్ ఏడిఏ చెంగల్ రాయుడు తెలిపారు. ఈ మేరకు ఈ విషయమై ఆయన 'సూర్య ప్రతినిధి'తో మాట్లాడారు. పొలంలో నమూనా సేకరించాక రైతు మొబైల్ కు సమాచారం వెళుతుంది. ఫలితాలపై మొబైల్ కు సందేశం వెళ్లేలా సాఫ్ట్వేర్ రూపొందించారు. భూసార పరీక్షల కార్డు కూడా అందజేస్తారని ఏ డి ఏ తెలిపారు.

# వ్యక్తి కనబడటం లేదు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని దుద్దేకుంట గ్రామానికి చెందిన ప్రభాకర్ (60) అనే వ్యక్తి 11.04.2025 వ తేదీ సాయంత్రం 5 గంటల నుండి కనబడలేదు అని, అతని కొడుకు లోకేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎ బాల నరసింహులు, హెడ్ కానిస్టేబుల్ కేసు నమోదు చేశారు

## కన్నుల పండువగా శ్రీ చిక్కణేశ్వర స్వామి రథోత్సవం

▸▸ మొదటి పేజీ తరువాయి

ఈ రథోత్సవంలో భక్తులు ప్రజలకు చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. చల్లనిమజ్జిగను మరియు పళ్ళ రసాలను మరియు బెల్లం పానకాలను ప్రజలకు భక్తులు అందించారు. స్వామివారి రథోత్సవం బయలుదేరి ముందు బాణాసంచా పేల్చుతూ మేళా తాళాలతో వివిధ వేషధరణలతో సందడిలో భక్తులు శంభో శంకర అంటూ నినాదాలు చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై సిబ్బందితో కొట్టి ఏర్పాటు చేశారు. ఆర్టీసీ బస్సులను రూట్ మళ్లించారు. రథోత్సవం నిర్వహించే ప్రదేశాల్లో పార్కింగ్ పెట్టకుండా వాహనాలు నిలపకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఘనంగా కోన రంగనాథుని బ్రహ్మోత్సవాలు

### -అశ్వ వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చిన స్వామివారు



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఆలూరు కోన క్షేత్రంలోకోన రంగనాథుని బ్రహ్మోత్సవాల అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి కి అర్చకులు తెల్లవారుజామునే నుంచి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేక పుష్పాలంకరణ తో శ్రీదేవి భూదేవి సమేత తో శేషతల్ప పై రంగనాథ స్వామి భక్తులకు దర్శనమిచ్చారు.అలాగే బ్రహ్మోత్సవాల భాగంగా ఎనిమిదవ రోజు అశ్వవాహన సేవను ఘనంగా నిర్వహించారు.స్వామివారు అశ్వ వాహనాన్ని అధిరోహించి శ్రీదేవి భూదేవి సమేతంగా రంగనాథుడు భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రామాంజనేయులు, బ్రహ్మోత్సవ కమిటీ సభ్యులు తిరుపాల్ రెడ్డి, భక్తులు,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ధనాపురం హైవే దగ్గర ఘోర రోడ్డు ప్రమాదం..

▸▸ మొదటి పేజీ తరువాయి

సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్సై రంగాడు యాదవ్ కేసు నమోదు చేసుకుని ఆటోను ఢీకొట్టిన వాహనం కొరకు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గాయపడి హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని హిందూపురం పార్లమెంటు సభ్యులు బికే పార్థసారథి మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ ఇతర నాయకులు పరామర్శించారు.

## జిల్లా ఎరుకల ప్రజా పోరాట సమితి అధ్యక్షులు సాకే రామాంజనేయులు హటాన్మరణం.



**మడకశిర మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని వడ్రపాలెం గ్రామం లో జిల్లా ఎరుకుల ప్రజా పోరాట సమితి అధ్యక్షులు సాకే రామాంజనేయులు ఆదివారం హటాన్మరణంతో ఆయన బంధువుల ఇంట్లో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ ఎరుకుల ప్రజా పోరాట సమితి నాయుకులు అక్కడకు చేరుకొని సాకే రామాంజనేయులు భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఏరుకుల కులస్తులకు నేనున్నాను అంటూ, ప్రజల మధ్య నిలిచిన ఏకైక వ్యక్తిగా సాకే రామాంజినేయులు నిలిచారాని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ ఎరుకుల ప్రజా పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బిజిలి గంగులప్ప, రాష్ట్ర అధ్యక్షులు సాకే గోవింద్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గుజ్జల ముత్యాలమ్మ, మడకశిర మండల అధ్యక్షుడు అనిల్, మండల అధ్యక్షురాలు నిర్మల, కార్యదర్శి అనురాధమ్మ, సాకే నాగర్జున, మీసాల గంగప్ప, గుజ్జల గంగన్న తదితరులు పాల్గొన్నారు .

## మండలానికి ఎమ్మెల్యే రాక

**తనకల్లు మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించు కొని సోమవారం మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ పాల్గొననున్నారని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలములోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## బాధిత కుటుంబాలకు రూ.20 లక్షల ప్రభుత్వం చెల్లించాలి

### -సిపిఐ డిమాండ్




హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు సిపిఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ పరిగి మండలం ధనాపురం వద్ద ఆదివారం ఉదయం జరిగిన ప్రమాదం చాలా బాధాకరమని. ఈ ప్రమాదంలో చనిపోయిన ముగ్గురు మహిళల కుటుంబాలకు ఒక్కొక్కరికి 20 లక్షల చొప్పున ఎక్స్గ్రేషియా ప్రభుత్వం ప్రకటించాలని అలాగే గాయపడిన వారికి ఐదు లక్షల రూపాయలు తక్షణ వైద్య ఖర్చులు కోసం ప్రభుత్వ అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు వైద్యం కోసం వచ్చేవారికి ప్రతి విషయానికి ప్రైవేట్ సిటీ స్కానింగ్లో ఎంఆర్ఐ స్కానింగ్ ఆశ్రయిస్తున్నారని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చొరవ తీసుకొని జిల్లా ప్రభుత్వాసుపత్రి నందు సిటీ స్కానింగ్, ఎమ్మార్రై స్కానింగ్ ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు చలపతి, మారుతి రెడ్డి, గంగాధర్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి మాట నిలబెట్టుకోవాలి

### బిపీడీఎస్ యూ రాష్ట్ర అధ్యక్షుడు కె.భాస్కర్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చి మాట నిలబెట్టుకోవాలని పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షుడు కే భాస్కర్ డిమాండ్ చేశారు.ఆదివారం జిల్లా కేంద్రంలో జార్జిరెడ్డి కార్యాలయంలో పి డి ఎస్ యు జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పీ డీ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కె.భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రూ .3600 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ ఫీజు బకాయిలు విడుదల చేస్తామని ప్రకటనలకే పరిమితమై నేడు విద్యార్థులకు శాపంగా మారాడని అన్నారు. యువగళం పాదయాత్రలో జీఓ 77 రద్దు చేస్తామంటూ హామీను ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు గడిచినా ఇంతవరకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని మండిపడ్డారు. కొన్ని సంవత్సరాలుగా విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయకుండా ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయని మండిపడ్డారు. విసి నియమకలపై యూజీసీ నూతన ప్రతిపాదనలను వ్యతిరేకించి, యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని కాపాడాలని అన్నారు. అదేవిధంగా మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ ఆపాలని జీవో నెంబర్ 107,108 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తల్లికి వందనం పథకాన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల ప్రసాద్, జిల్లా కోశాధికారి బండారి శంకర్, జిల్లా నాయకులు తేజ, ఉదయ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమణ మొదలైన వారు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలను జయప్రదం చేయండి.

### - జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జమ్మనిపల్లి నరసింహమూర్తి



**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం వైఎస్సార్సీపీ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నామని వైఎస్సార్సీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మని పల్లి నరసింహమూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకలకు వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన నాయకులకు సూచించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని చాగలేరు పంచాయతీ శ్యానగాన పల్లి గ్రామానికి చెందిన వి. అంజన్నప్ప ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఆ కుటుంబానికి ఆదివారం సుధాకర్ శెట్టి, లక్ష్మీపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చౌడిరెడ్డి, బలాపురం వెంకటేష్, వేణుగోపాల్ రెడ్డి, మోతుపల్లి చంద్రశేఖర్ రెడ్డి, జగదీశ్ రెడ్డి, క్రాంతి, నరసింహప్ప, గోవిందు ,అశోక్ రెడ్డి, తదితరులు కలిసి రూ.12,000 ఆర్థిక సాయం అందజేశారు.

## వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్న వైకాపా నాయకులు



**తనకల్లు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కొక్కంటి గ్రామంలో కొక్కంటి శ్రీనివాసులు నాయుడు కుమార్తె వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో ఆది వారం వైకాపా నాయకులు పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించి అనంతరం విందులో పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పులివెందుల సతీష్ రెడ్డి, కదిరి సమన్వయకర్త బిఎస్ మక్బుల్ అహ్మద్, పూల శ్రీనివాసులు రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, ఇస్మాయిల్, వజ్ర భాస్కర్ రెడ్డి, బైకు భాస్కర్ రెడ్డి, హేమంత్ కుమార్ నాయుడు, వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సంగమేశ్వర స్వామి రథోత్సవం

### పాల్గొన్న రిటైర్డ్ హైకోర్టు జడ్జి బండారు శ్యాంసుందర్...

**కూడేరు మేజర్ న్యూస్ :** స్థానిక మండల కేంద్రంలోని కూడేరు యందు దక్షిణ భారతదేశంలోని మహా పుణ్యక్షేత్రమైన శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడానికి రిటైర్డ్ హైకోర్టు జడ్జి బండారు శ్యామసుందర్ ఆదివారం ప్రత్యేక పూజలు ఆయన పాల్గొన్నారు, ఆలయ అధికారులు అర్చకులు ఆయనకు ప్రత్యేక పూజలు చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు, ఈ సందర్భంగా కూడేరు గ్రామ స్థానికులు జడ్జి శ్యాంసుందర్ బాల్య స్నేహితులు శ్రేయోభిలాషులు ఆయనను ప్రత్యేకంగా కలిసి అభినందనలు తెలియజేశారు, జడ్జి శ్యామసుందర్ సొంత గ్రామమైన కూడేరు కావడంతో ఆయన ప్రతి ఒక్కరిని ఆత్మీయతంగా పలకరించి నూతన రథోత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో అర్చకులు ప్రవీణ స్వామి, తెదేపా నాయకులు బాటా వెంకటేష్, కొత్తపల్లి బ్రహ్మయ్య, జయప్రకాష్ గౌడ్, మద్దినేని శ్రీధర్ నాయుడు, గొల్ల వెంకటేష్ యాదవ్, అంకే బీమా, ఎద్దుల సుధాకర్ నాయుడు, రామకృష్ణ, దళిత నాయకులు మనవుల రామాంజనేయులు తదితరులు పాల్గొనగా రిటైర్డ్ జడ్జి వెంట ఏఎస్ఐ రామానాయుడు తమ సిబ్బంది ఉన్నారు.

### అంగరంగ వైభవంగా

## సంగమేశ్వర స్వామి పార్వేట ఉత్సవం..

▸▸ మొదటి పేజీ తరువాయి

ఏర్పాటు చేసి ఇలాంటి అవాంఛ నీయ సంఘటన జరగకుండా పోలీసులు పర్యవేక్షించారు, ఆలయ ప్రాంగణం అంతా మహిళ భక్తులతో కిక్కిరిసిపో యింది. స్వామివారి దర్శన నిమిత్తం వచ్చినటువంటి భక్తాదులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కార్య నిర్వహణ అధికారి సాకేరమేష్ బాబు, ఎండోమెంట్ క్లర్క్ సాయి, అన్ని మౌలి క వసతులు భక్తులకు ఏర్పాటు చేయడం జరిగినది, వచ్చిన భక్తులకు అన్న దాన కార్యక్రమాలు



స్వామివారి మొక్కు బడిగా దాతలు పంపిణీ చేశారు, విద్యుత్ త్రాగునీరు అన్నదాన ప్రసాద కార్యక్రమాల తదితర ఏర్పాలను దగ్గర ఉండి ఆలయ అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

## కబరస్థాన్ సేవ అభివృద్ధి కమిటీ ఎన్నిక ఏకగ్రీవం



**కణేకల్లు, మేజర్ న్యూస్ :** కణేకల్లు కబరస్థాన్ సేవ, అభివృద్ధి కమిటీ ఏకగ్రీవ ఎన్నిక ఆదివారం స్థానిక ఈద్గా మైదానంలో జరిగింది. కమిటీ అధ్యక్షత వహించిన నురాని మస్జిద్ ముతవల్లి ఆఫ్ఘన్ హుస్సేన్ సాబ్, ముస్లిం సోదరుల నేతృత్వంలో ఆ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక నిర్వహించారు. కమిటీ అధ్యక్షులు హనుమపురం ఎస్ బషీర్ అహమ్మద్, ఉప అద్యక్షులు ఉరవకొండ మొబైల్ బాషా, కార్యదర్శి జక్రియా, ఉప కార్యదర్శులు సీపీఐ గౌస్ పీర్, కళ్యాణదుర్గం షాకిర్, కోశాధికారి పెద్దదేవర నబీ సాబ్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు తపాల్ అయూబ్, మాల్యం ఫారుక్, కే.దాదాపీర్, అఫ్గాన్ అన్వర్ బాషా, ఏం జమిల్ అహమ్మద్, ఎన్ మహబూబ్ పీరా లతో పాటు మరో 24 మంది సభ్యులు ఏంపికతో నూతన కార్యవర్గం ఏర్పాటైంది. ఈ కమిటీకి గౌరవ సలహాదారులు షేక్ మహమ్మద్ గౌస్(మాజీ సర్పంచ్ ఫకృద్దీన్ సాబ్ కుమారుడు), అఫ్గాన్ హాజీ మాహాబూబ్ సాబ్, పెద్ద దేవర అబ్దుల్ హమీద్ సాబ్, అఫ్గాన్ చిన్న ఫకృద్దీన్, ఏంసీ వన్నూర్ సాబ్, అఫ్గాన్ హుస్సేన్ సాబ్ లను కూడా కమిటీ ఎంపిక చేసింది. ఇక నుంచి కబరస్థాన్ పై నూతన కమిటీ పూర్తి పర్యవేక్షణ, బాధ్యతలు ఊర్లో ముస్లింల సలహామేరకు పని చేయడం జరుగుతుందని కమిటీ బహిర్గతం చేసింది.

### బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సింగంశెట్టి విశ్వనాథ్ ఆధ్వర్యంలో

## 12జంటలకు సామూహిక ఉచిత వివాహాలు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ఆదివారం గుంతకల్లు మండల పరిధిలోని నాగసముద్రం గ్రామంలో కదిరప్ప స్వామి తిరుణాల పురస్కరించుకుని శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం సందర్భంగా సామూహిక ఉచిత వివాహాలు ఉదయం 9 గంటలకు సింగంశెట్టి పెద్ద వెంకటరాముడు పెద్ద అంజన్నమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు సింగంశెట్టి విశ్వనాథ్ నాగమణి దంపతుల ఆధ్వర్యంలో 12జంటలకు సామూహిక ఉచిత వివాహాల కార్యక్రమం నిర్వహించబడినది. భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సింగంశెట్టి విశ్వనాథ్ భారతీయ జనతా పార్టీ గుంతకల్ అసెంబ్లీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడినది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుర్రం సూర్యనారాయణ, గుత్తి మండల అధ్యక్షులు పాలమూరు చంద్రశేఖర్, సీనియర్ నాయకులు బాబయ్య రాయల్, పామిడి బిజెపి మండల అధ్యక్షుడు డాక్టర్ అంజి నాయక్, గుత్తి మాజీ మండలాధ్యక్షులు బలకా నారాయణ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొలిమి రామాంజనేయులు, జివిం మహేశ్వర్, గ్రామ పురోహితులు సూర్యనారాయణ శర్మ, ఆధ్వర్యంలో పెళ్లి తంతు కార్యక్రమం నిర్వహించబడినది. గ్రామ పెద్దలు సీతారామయ్య, సింగంశెట్టి శ్రీనివాసులు, మిడుతూరు పుల్లయ్య, అర్చకులు



కదిరప్ప స్వామి, చిన్న కదిరప్ప డోన్ కదిరప్ప స్వామి, శ్రీనివాసులు రెడ్డి, మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూరల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ నాగేంద్ర సహకరించిందుకు వారికి సన్మాన కార్యక్రమం కూడా చేయడం జరిగింది. అనంతరం సాయంత్రం5 గంటలకు రథోత్సవం నిర్వహించబడుతుంది. మధ్యాహ్నం 12 గంటలకు స్వామి వారి కలశ ప్రవేశం రథము మీదికి చేరినది. భక్తాదులందరికి కూడా అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సహకరించిన పెద్దలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగినది.

## నేటి నుంచి జనార్ధన వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

### 17వ తేదీ శ్రీవారి కళ్యాణ మహోత్సవం

### 18వ తేదీ స్వామివారి బ్రహ్మ రథోత్సవం

**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో వెలసిన జనార్ధన వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు స్వస్తిశ్రీ విశ్వా వసు నామ సంవత్సరం చైత్ర బహుళ పాడ్యమి ఈ నెల 14వ తేదీ ( నేటి ) నుంచి ఈ నెల 19వ తేదీ శనివారం వరకు జరగనున్నట్లు దేవాలయ కార్యనిర్వాహణాధికారి అంగదాల కృష్ణయ్య తెలిపారు. ఆదివారం దేవాలయ కార్యనిర్వాణాధికారి అంగదాల కృష్ణయ్య రథోత్సవ వివరాలను విలేకరులకు వెల్లడించారు. దేవదాయ ధర్మదాయ శాఖ ఆదేశాల మేరకు గ్రామ పెద్దలు సమక్షంలో అర్చకులు నరసింహామూర్తి ఆధ్వర్యంలో ఉత్సవాల్లో భాగంగా నేడు సోమవారం కలశస్థాపన, దిగ్రక్షణ ద్వార తోరణం పూజ, ధ్వజ ప్రతిష్ట, నేత్రోత్సవం, బేరి పూజ కార్యక్రమాలు జరగనున్నట్లు చెప్పారు. 15వ తేదీ మంగళవారం రాత్రి హంస వాహనోత్సవం, 16న బుధవారం హనుమద్ వాహనోత్సవం, 17న గురువారం శ్రీవారి కల్యాణ మహోత్సవం, రాత్రి గరుడోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. 18న శుక్రవారం సాయంత్రం జనార్ధన వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మరథోత్సవం, 19న శనివారం స్వామి పల్లకి సేవ, వసంతోత్సవం,



అమృత్తోత్సవం తో ఉత్సవాలు ముగియనున్నట్లు ఏవో అంగదాల కృష్ణయ్య తెలిపారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని జనార్ధన వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని విశేషంగా, సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నట్లు, ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి లోటుపాట్లు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు దేవాలయ కార్యనిర్వాహణాధికారి తెలిపారు.



## నష్టపరిహారం అందించకపోతే పోరాటం చేస్తాం

### నష్టపోయిన రైతులను ఆదుకోండి

### మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** గత రెండు రోజుల క్రితం గాలి వాన బీభత్సవానికి ఆదివారం బొమ్మనహల్, కనేకల్లు మండలాల్లో దెబ్బతిన్న ఉద్యాన, వరి పంట పత్తి, మొక్కజొన్న రైతులతో ముఖముఖీ పంటలను పరీక్షించి, రాష్ట్ర ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలని వైఎస్ఆర్సిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి డిమాండ్ చేశారు. నష్ట శాతాన్ని సంబంధిత అధికారులు అంచనా వేసి పరిహారం కోసం తక్షణం నివేదికలు పంపాలన్నారు. ఈ అకాల వర్షానికి రాయదుర్గం నియోజకవర్గంలోని ఎక్కువ నష్టం చేకూరిందన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టి నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. పరిహారం అందించకపోతే రైతుల పక్షాన పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానంద రెడ్డి, మాజీ కన్వీనర్ చిక్కన్న, నాయకులు ఆలేరి రాజగోపాల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రచ్చు మర్రి నాగరాజు, రూరల్ బ్యాంక్ మాజీ అధ్యక్షులు మారంపల్లి మారెన్న, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఎంద్రకాయల వనరప్ప, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ చౌడేశ్వరి దేవి ఉయ్యాల సేవా కార్యక్రమం

**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు ఉయ్యాల సేవ కార్యక్రమం ఆలయ ధర్మకర్త పొట్ట పొట్ట పురుషోత్తం రెడ్డి సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఉయ్యాల సేవ కార్యక్రమాన్ని శీతిరెడ్డి పల్లి గ్రామస్తులు ఉత్సవ కార్యనిర్వాహకులు వ్యవహరించారు. మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షతో శ్రీ చౌడేశ్వరి దేవికి జ్యోతులు, బోనాలు సమర్పించి



మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం రాత్రిలో ఆంజనేయస్వామి ఆలయం ఎదుట చౌడేశ్వరి దేవి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేక పల్లకిలో పూలు, విద్యుత్ లైట్లతో అలంకరించారు. అమ్మవారు భక్తులకు ఉయ్యాలా సేవ పై దర్శనం ఇచ్చింది.ఈ సంద ర్భంగా చుట్టు పక్కల గ్రామాలు నుంచి భక్తులు తరలివచ్చి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గ్రామస్తులు భక్తుల కోసం ఆర్కెస్ట్రా ఏర్పాటు చేసి భక్తి పాటలు, సినిమా పాట లతో భక్తులను హొరెత్తించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## గోమరణాలపై తప్పుడు ప్రచారం

**– కరుణాకరరెడ్డి వ్యాఖ్యలను ఖండించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానంపై అసత్య ఆరోపణలు చేసి మతవిద్వేషాలు రెచ్చగొట్టే కుట్రలో భాగంగా వ్యవహరిస్తున్నారని శింగనమల శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ భూమన కరుణాకరరెడ్డిని తీవ్రంగా ఖండించారు. ఆయన చేసిన ఆరోపణలు టీటీడీ పరువు, విశ్వసనీయతను దిగజార్చే కుట్రలో భాగంగా ఉన్నాయని ఆమె మండిపడ్డారు. గత మూడు నెలల్లో 40 ఆవుల మృతులు ఈ సహజ కారణాలవల్లే జరిగినవని చెప్పారు. కరుణాకర్ రెడ్డి ప్రెస్ మీట్‌లో చూపిన ఫోటోలు టీటీడీ గోశాలకు సంబంధించినవీ కావని, అవి మరెక్కడివో అని ఆమె పేర్కొన్నారు.మతవిద్వేషాలు రెచ్చగొట్టేలా, కోటిమంది భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా జరుగుతున్న ఈ దుష్ప్రచారంపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు పసుపుల శ్రీరామ్ రెడ్డి, జీ సి బాబు, దేగల కృష్ణమూర్తి, చంద్ర, గోపాల్, ఓబుల్‌పతి, ఆదినారాయణ, వెంకటేష్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి..

**– ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అంబేద్కర్ జయంతి నీ పురస్కరించుకుని నగరంలోని జిల్లా నెహ్రూ యువ కేంద్రం కార్యాలయంలో యువతకు వక్తృత్వ , క్విజ్ పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిథు లుగా నెహ్రూ యువ కేంద్ర ప్రోగ్రాం ఇంచార్జీ గోవర్ధన్ శ్రీనివాసులు, జాతీయ యువజన అవార్డు గ్రహీతలు బిసాతి భరత్, జి. శివకుమార్, సెంట్రల్ యూనివర్సిటీ ఫ్యాకల్టీ డా. ఓ. ప్రణతి, రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు బిసాటి జీవన్ కుమార్,జయమారుతి, యువ నాయకులు రాజశేఖర్ గౌడ్ హాజరై తోలుత అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. యువతను ఉద్దేశించి అతిథులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అలాగే ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగానికి నిబద్ధతతో కలిగి ఉంటామ ని ప్రతిజ్ఞ తీసుకున్నారు . ఈ సంవత్సరం తెలంగాణ రాష్ట్ర నుంచి జాతీయ యువజన అవార్డు అందుకున్న జి. శివకుమార్ ను అతిథులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమములో బాగంగా క్విజ్, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన యువతకి బహుమతులు ప్రదానం చేసి , పాల్గొన్న ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వం చే జారి చేసిన ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి పథం యూత్ అసోసియేషన్ కార్యదర్శి పవన్ , జాతీయ యువ కార్యకర్థలు, , యువతీ యువకులు పాల్గొన్నారు.

## వివాహానికి హాజరైన ఎమ్మెల్యే జేసీ



తాడిపత్రి మేజర్ న్యూస్: పెద్దపప్పూరు మండలం ముచ్చుకోట గ్రామంకు చెందిన టిడిపి యువ నాయకులు తాతిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి వివాహానికి ఆదివారం ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి హాజరయ్యారు. అనంతరంనూతన వధూవరులను ఆయన ఆశీర్వదించి వారికి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ హరినాథ్ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, తాతిరెడ్డి లోకనాథ్ రెడ్డి, పాల్గొన్నారు.

## ఆసక్తి కరంగా క్రికెట్ పోటీలు

కదిరి టౌన్, మేజర్ న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం నందు శనివారం క్రికెట్ పోటీలు ఆసక్తి గా జరిగాయి. మొదట జరిగిన హోరాహోరి పోటీలో కేసీసీ ఎ జట్టు, బి జట్టుపై చివరి ఓవర్ లో మ్యాచ్ ను నెగ్గింది.కి రణ్ ఆల్ రౌండర్ ప్రతిభ చూపి ( 3 వికెట్లు 54 ) కీలక పాత్ర పోషించారు. రెండో మ్యాచ్ లో కోచింగ్ క్యాంపు అండర్ 19, సీనియర్స్ పోటీలో సీనియర్స్ జట్టు గెలిచారు. అండర్ 19 జట్టులో తరుణ్ 40 పరుగులు చేయగా సీనియర్స్ జట్టులో వెంకటసాయి బంటీ చెరో 30 పరుగులు చేశారు..ప్రణయ్ వికెట్ కీపింగ్ లో మంచి ప్రతిభ కనబరిచారు.క్రికెట్ పోటీలు సీనియర్ క్రీడాకారులు ప్రారంభించినట్లు కోచ్ నజీర్ తెలిపారు.

# ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో తేజ హవా..

**– 991 స్టేట్ ఫస్ట్ మార్క్ కైవసం – జూనియర్ ఎంపీసీ, బైపిసిలో ప్రభంజనం సృష్టించిన తేజ విద్యార్థులు..**

**– విద్యార్థులను అధ్యాపకులను అభినందించిన విద్యాసంస్థల అధినేత తేజేశ్వర్ రెడ్డి**







**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** తాజాగా విడుదలైన 2025 జూనియర్ సీనియర్ ఇంటర్ ఫలితాల్లో తేజ విద్యా సంస్థల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో తమ హవా కొనసాగించారు. సీనియర్ ఇంటర్ లో 991 మార్కులతో స్టేట్ ఫస్ట్ మార్క్ కైవసం చేసుకోవడంతోపాటు 987, 986, 984, 983, 982 మార్కులు సాధించారు అలాగే జూనియర్ ఎంపీసీ లో 465, 465, 464,464, 463,463,462,462,462,462,462,462,461,461,460,460, 460 మార్కులు సాధించారు. అలాగే జూనియర్ బైపీసీ లో 435,430,430,429,427,426, 423,422,421,420 లాంటి స్టేట్ టాప్ మార్కులతో మొదటి 10 లోపు 27 మంది విద్యార్థులు నిలిచి రాష్ట్ర స్థాయి లో నెంబర్ 1 స్థానంలో నిలిచింది తేజ జూనియర్ కళాశాల. ఆదివారం అత్యద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులు ర్యాలీగా కళాశాలకు చేరుకొని బాణాసంచాక కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తేజ జూనియర్ కాలేజ్ చైర్పర్సన్ మాట్లాడుతూ.. దశాబ్దాల చరిత్ర కలిగి, వందల బ్రాంచీలలో వేలాదిమంది విద్యార్థులతో లక్షల ఫీజులు కట్టించుకుని సాధించలేనిది సాధారణ విద్యార్థులతో స్థాపించిన మొదటి రెండవ సంవత్సరంలో ఓకే బ్రాంచ్ ఓకే చోట నుంచి అత్యద్భుత ఫలితాలు సాధించిన తేజ జూనియర్ కళాశాల చరిత్ర తిరగరాసిందన్నారు. అంతేకాకుండా జేఈఈ మెయిన్స్ 2024 ఫలితాలలో సైతం ఆల్ ఇండియా 525 ర్యాంక్ సాధించి రికార్డు బద్దలు కొట్టింది. తేజ విద్యా సంస్థల అధినేత డైరెక్టర్ తేజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. పదవ తరగతిలో 560 కి పైగా




మార్కులు సాధించిన వారికి జేఈఈ మెయిన్స్, అడ్వాన్సుడ్, నీట్, ఎంసెట్, సి ఎ – సి పి టి కోర్సులకు ఫ్రీ కోచింగ్ ఇస్తామని తెలిపారు. రాంనగర్ 80 ఫీట్ రోడ్ లోని డేస్ కాలర్ క్యాంపస్, సిఆర్ఐటి కాలేజ్ పక్కన మల్లారి రోడ్డు లోని రెసిడెన్షియల్ క్యాంపస్ మరిన్ని వివరాలకు 9966334236, 9121334236 సంప్రదించాలని తేజేశ్వర్ రెడ్డి కోరారు.

## నేటి నుండి శ్రీ కనుమమారెమ్మ జాతర మహోత్సవాలు ప్రారంభం

**మడకశిర,మేజర్ న్యూస్ :** నేడు సోమవారం నుండి 19వ తేదీ శనివారం వరకు మడకశిర పట్టణంలో శ్రీ కనుమ మారెమ్మ జాతర మహోత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు,స్థానిక వాల్మీకి సంఘం అధ్యక్షులు చింతపండు మోహన్ కుమార్,పట్టణ ప్రజలు తెలిపారు.14న సోమవారం శ్రీ కనుమ మారెమ్మను ఆమిదాల గొంది గ్రామం వద్ద ఉన్న కనుమ నుండి మడకశిర పట్టణంలోని శ్రీ కొల్లాపురధమ్మ దేవాలయం దగ్గరకు తీసుకుని వచ్చి, రాత్రికి జలది ఉత్సవం.15న మంగళవారం అన్ని కులాలు వారీగా హారతి(దీపాలు) ఉత్సవం.16న బుధవారం సాయంత్రం 5గంటలకు పోతుల రాజు వారిచే పూజ కార్యక్రమం.17,18న గురు,శుక్రవారం రెండు రోజులు శ్రీ కనుమ మారెమ్మను మడకశిర పట్టణంలోని పురవీదులలో ఊరేగింపు.19న శనివారంసాయంత్రం శ్రీ కనుమ మారెమ్మకు



వీడ్కోలు ఉత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మడకశిర ప్రజలు, భక్తులు తెలిపారు. కావున యావన్మ ది భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారి కృపకు పాత్రులు కావాల్సిందిగా నిర్వాహకులు తెలిపారు.

# నిరాశ అసంతృప్తిలో తెలుగు తమ్ముళ్లు

**– మండల కార్యాలయాల్లో తమ పనులు ఏవి జరగలేదంటూ చర్చించుకుంటున్న వైనం**

**రాప్తాడు మేజర్ న్యూస్ :** తెదేపా కూటమి ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు గడుస్తున్నా మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు తీవ్ర నిరాశ, అసంతృప్తిలో ఉన్నట్లు స్పష్టమైన సమాచారం. గడచిన 2024 సార్వత్రిక ఎన్నికల్లో మండల నాయకులు కార్యకర్తలు పార్టీ అధికారం కోసం గ్రామాల్లో కిందిస్థాయి కార్యకర్తల నుంచి కష్టపడి పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేశారు. గత ప్రభుత్వంలో గ్రామాల్లో వైకాపా కార్యకర్తలు నాయకులు తెదేపా సానుభూతిపరులను అనేక ఇబ్బందులకు గురిచేసి ఆర్థికంగా మానసికంగా కొంతమంది మీద తప్పుడు కేసులు పెట్టి భయాందోళ నలకు గురిచేశారు. . అనేక గ్రామాల్లో తెదేపా నాయకులకు భూ సమస్యలను సృష్టించి వైకాపా కార్యకర్తలు సంబరపడిపోయారు . వాటన్నింటినీ భరించి కసితో తెదేపా పార్టీ కోసంకష్టపడ్డారు తెదేపా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తమ కష్టాలు తీరిపోయాయని సంబరపడిపోయారు . కానీ మండలంలోని కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న ఎలాంటి పనులు జరగలేదని తోటి కార్యకర్తల దగ్గర ఆవేదాన్ని వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం ప్రతి ఒక్క కార్యాలయాల్లో




ఇదే పరిస్థితి నెలకొన్నదని బహిరంగంగానే చర్చించుకుంటూ అసహ నాన్ని తెలియజేస్తున్నారు ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే పంచాయతీ ఎన్నికలపై ప్రభావం కచ్చితంగా ఉంటుందనే సమాచా రం తెలుస్తోంది . ఇప్పటికైనా పార్టీ పెద్దలు ప్రజాప్రతిని ధులు ఇలాంటి పరిస్థితులపై ప్రత్యేక శ్రద్ధ చూపి సమస్యలను పరిష్కరించి కార్యాలయాల్లో తెదేపా నాయకుల కు కార్యకర్తలు కు తగినంత గుర్తింపు వచ్చేలా చూడాలని మండల తెదేపా నాయకులు కార్యకర్తలు కోరుకుంటున్నారని సమాచారం.

# అశేష జనవాహిని మధ్య ఆది ఆంధ్రుడు దీపోత్సవం





**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో మండలంలోని గుడిపల్లి సజ్జ కంట రంగనాథ స్వామి దేవాలయం రెండవ స్థానంలో నిలుస్తోందని ఇక్కడ ప్రత్యేక విశిష్ట విశేషాలు కలిగి ఉన్న దేవాలయంగా పిలువబడుతున్న సజ్జ కంట రంగనాథ స్వామి ఆది ఆంధ్రుడి దీపోత్సవం అంగరంగ వైభవంగా ఆశేష జనావాహినితో జరిగిందని ఆలయ అర్చకులు, ధర్మకర్త పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 7 గంటలకు ఆలయ ధర్మకర్త రమాకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వేద పండితుల నడుమ భక్తిశ్రద్ధలతో రాతి స్తూపంపై భక్తాదులు నియామనుష్టితో ఆస్తుపంపై ఎక్కి ఒకరి తర్వాత ఒకరి ద్వారా దీపాన్ని తీసుకొని స్తూపం పై ఉంచారు. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి వేలాది మంది భక్తులు అక్కడికి చేరుకోవడంతో గుడిపల్లి గ్రామం అంతా భక్తులతో కిటకిటలాడింది. అక్కడికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ఆల అర్చకులు ఆలయ ధర్మకర్తలు తీర్థప్రసాదాలను అందజేశారు. వేలాదిమంది భక్తులు పాల్గొనడం తమ మొక్కలను తీర్చుకోవడం ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నగరంగ వైభవంగా ఏర్పాటు చేయడం అనోవాతిగా వస్తున్నదని అదే కోవలం ఈ సంవత్సరం కూడా నిర్వహించుకోవడం 100 సంవత్సరాలు ఇక్కడ ఉత్సవాలు జరగడం విశేషమని ఇప్పుడు 100 ఉత్సవాలు సందర్భంగా గత వారం రోజులుగా ఒక్కొక్క రోజు ఒక్కొక్క విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగిందన్నారు. కోరిన కోర్కెలు తీర్చే రంగనాథ స్వామి అని భక్తాదులు నమ్మకం, ఈ కార్యక్రమాలలో వేలాది మంది భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## అన్ని దానాల్లోకెల్లా

# అన్నదానమే మిన్న

**- బాలాజీ కుటుంబం**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని గుడిపల్లి గ్రామంలో సజ్జ కంట రంగనాథ స్వామి దీపోత్సవాలు సందర్భంగా బాలాజీ కుటుంబ సభ్యులు వేలాది మందికి అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారిని మేజర్ న్యూస్ ప్రశ్నించగా అన్ని దానాల్లోకెల్లా అన్నదానమే మిన్న అని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా గత నాలుగు సంవత్సరాలు మునుపు ఈ దేవాలయం కు భక్తాదులుగా వచ్చామని అయితే ఇక్కడ చాలామంది భక్తాదులు నేర్చుకోవడానికి వస్తుంటారని వారికి అన్నదానం ఏర్పాటు చేయడం మంచిదని ఆలయ ధర్మకర్త రమాకాంత్ రెడ్డి తమను కోరారని, అప్పటినుండి నాలుగవ సంవత్సరం కూడా అన్నదానాన్ని ఏర్పాటు చేయడం తమకు ఎంతో సంతోషదాయకంగా ఉందని, ఆ దేవదేవుడికి సన్నిధిలో ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం తమకు అన్ని రకాలుగా మంచి జరుగుతోందని తమ సంతోషాలను వ్యక్త పరిచారు. వేలాదిమందికి ఈ ఉత్సవాల కార్యక్రమాలలో పాల్గొంటున్న దాదాపు 5వేల భక్తాదులందరికి అన్నం ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. రాబోయే రోజుల్లో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్విరామంగా కొనసాగిస్తామని తెలియజేశారు. తమకు ఆలయ అర్చకులు ధర్మకర్త ఇక్కడికి విచ్చేసిన భక్తాదులు ఆ దేవుడి ఆశీస్సులు ఎంతగానో ఉన్నాయని తెలియజేశారు. ప్రతి సంవత్సరం బెంగళూరు నుండి ముందు రోజు ఇక్కడికి హాజరై కావాల్సిన బాధ్యతలను ఏర్పాటు చేసుకొని అన్నదాన కార్యక్రమం ఏలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిపల్లి గ్రామం ప్రజలు, వేలాదిమంది భక్తాదులు పాల్గొన్నారు.

## భూమన కరుణాకర్‌రెడ్డిపై

# క్రిమినల్ కేసుకు కాలవ డిమాండ్



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** టిటిడి పవిత్రతను పనిగట్టుకుని దెబ్బతీయటానికి ప్రయత్నిస్తున్న వైకాపా నాయకుడు భూమన కరుణాకరరెడ్డిపై క్రిమినల్ కేస్ నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. రాయదుర్గం నియోజకవర్గ పరిధిలోని కనేకల్లులో ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడుతూ టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోశాలపై దుష్ప్రచారం చేయటం సిగ్గుచేటన్నారు. అత్యంత పురాతనమైన హైందవ మతాన్ని ఆచరించేవారి మనోభావాలు, టిటిడి పవిత్రతను దెబ్బతినేలా వ్యాఖ్యలు చేయడం హిందూమత విశ్వాసాలను కించపరచడమేనన్నారు.ే వైకాపాకు చెందిన జగన్, కరుణాకర్ రెడ్డిలు అటూ, ఇటూ కానివారని తెలియచేసారు. ఇంట్లో క్రైస్తవ మతాన్ని అనుసరిస్తూ బయట తాము హిందువుల మంటూ మభ్యపెట్టాడానికి ప్రయత్నిస్తూన్నారన్నారు. ఇలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. హిందువుల మనోభావాలను దెబ్బాతీసేలా వ్యాఖ్యలు చేస్తున్న కరుణాకరరెడ్డి ని వెంటనే అరెస్టు చేయాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మిల్లు చంద్రశేఖర్ గుప్తా, గోపులాపురం ఆది, ఇంచార్జ్ ఆనంద్ రాజులు, కన్వీనర్ లాలెప్ప, పంచాయతీ సభ్యులు నాగభూషణం, గోపాల్, శాంతి, భాషా, వేలూరు మరియప్ప, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు

# ఘన నివాళులర్పిద్దాం

**-టిడిపి ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్**



**రామగిరి మేజర్ న్యూస్:** మన ప్రియతమ నేత రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు నేడు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిద్దాం అని టిడిపి ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ మండల కన్వీనర్ సుధాకర్ , తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు పిలుపునిచ్చారు. ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేడు ఉదయం 10 గంటలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రామగిరి పార్టీ ఆఫీస్ నందు ఘనంగానివాళులు అర్పిద్దాం కనుక మండల నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, యూనిటీ ఇన్చార్జులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, స్టోర్ డీలర్లు, పాల్గొని విజయవంతం చేయవలసినదిగా కోరుచున్నాము, అలాగే సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆఆ పంచాయతీలోని ముఖ్యనాయకులు వచ్చి సభ్యత్వ కార్డులు తీసుకుపోవలసినదిగా కోరుచున్నము అని వారు తెలిపారు.

## ఇంటర్లో సత్తా చాటిన మోడల్ స్కూల్ విద్యార్థులు









**రామగిరి మేజర్ న్యూస్** ఇంటర్మీడియట్ ఫలితాల్లో రామగిరి ఆదర్శ పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ చూపారు. మొదటి సంవత్సరంలో 74 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 56 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ సర్వేస్వరి తెలిపారు. అలాగే రెండో సంవత్సరంలో 32 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 31 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఎన్ జగదీశ్వరి సీనియర్ ఎంపీసీ 868, ఈ రూప సీనియర్ బైపీసీ 858. సి. పల్లవి జూనియర్ ఎంపీసీ 400, ఎస్ చందు జూనియర్ బైపిసి 388. మార్కులను సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ సర్వేశ్వరీ పాఠశాల బృందం అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మహిళలు మృతి

**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన శ్రీ సత్య సాయి జిల్లా బీజేపీ అధ్యక్షులు జియం శేఖర్**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా పరిగి మండలం ధనపురం క్రాస్ హైవేపై ఆటోను మరో వాహనం ఢీకొట్టడంతో ముగ్గురు మహిళలు మృతి చెందడం దిగ్భ్రాంతిని కలిగించిందని, గాయాలపాలైన మరో ఆరుగురికి హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన చికిత్స అందించాలని వైద్యాధికారుల్ని శ్రీ సత్య సాయి జిల్లా బీజేపీ అధ్యక్షులు జియం శేఖర్ ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం శేఖర్ మాట్లాడుతూ కోటిపి చౌడేశ్వరి ఆలయానికి వెళ్లి వస్తుండగా ఈ దుర్ఘటన జరగడం దురదృష్టకరమని, మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రఘాఢ సానుభూతిని తెలియజేస్తున్నానన్నారు.

## అంధత్వం అధిగమించి

# మొదటి సంవత్సరం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన ఎం హాజీమ పుట్టుకతోనే అంధత్వంతో పుట్టిందని, అమ్మాయి తండ్రి ఖాజా హుస్సేన్, తల్లి నబీనబేగం ఈ అమ్మాయికి చదువు పట్ల ఉండేటువంటి ఇష్టాన్ని గ్రహించి తల్లిదండ్రులు ఒకటవ తరగతి నుండి10వ తరగతి వరకు గుండ్లపల్లి హైస్కూల్ నందు చదివించారని, ఈ విద్యార్థిని పదవ తరగతి పరీక్షలను స్క్రైబ్ సహాయంతో పరీక్షలను వ్రాసి ఉత్తీర్ణత సాధించినది. అలాగే ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యను కళ్యాణదుర్గంలోని సాయి కృష్ణ జూనియర్ కాలేజీలో ఓపెన్ లో(రెగ్యులర్) జాయిన్ అయినది. ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్షలలో గవర్నమెంట్ వారు ఇచ్చినటువంటి ప్రత్యేకమైన ట్యాబ్ ద్వారా పాఠాలు బాగా విని, స్క్రైబ్ సహాయంతో పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించడం జరిగినది. ఈ విద్యార్థినికి 5 సబ్జెక్టులకు గాను ఒక సబ్జెక్టు మినహాయింపు ఉంటుందని మిగిలిన నాలుగు సబ్జెక్టులకు 400 మార్కులు గాను 159 మార్కులతో పాస్ అయిందని “బి” గ్రేడ్ వచ్చిందన్నారు. ఇంటర్మీడియట్ లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని మండల విద్యాశాఖ అధికారి మల్లారెడ్డి ప్రత్యేకంగా అభినందించడం జరిగినది.

## గురుకుల పాఠశాల

# ప్రవేశ పరీక్ష కేంద్రం పరిశీలన



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** సాంఘిక సంక్షేమ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో చేరేందుకు నిర్వహించిన ప్రవేశ పరీక్షా కేంద్రాన్ని మండల విద్యాశాఖ అధికారి హెచ్ ఈశ్వరప్ప పరిశీలించారు. అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో ఐదో తరగతి, ఇంటర్ ప్రథమ సంవత్సరం చేరే విద్యార్థులకు ఆదివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఉదయం 10 నుంచి 12 గంటల వరకు ఐదో తరగతి ప్రవేశ పరీక్ష, మద్యానం 2 నుంచి 4.30 గంటల వరకు ఇంటర్ ప్రథమ సంవత్సర ప్రవేశ పరీక్ష నిర్వహించారు. హాల్ టికెట్ కలిగిన విద్యార్థులను గంట ముందే పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. ఐదో తరగతి ప్రవేశ పరీక్షకు 544 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 488 మంది హాజరయ్యారు. మిగిలిన 66 మంది ప్రవేశ పరీక్షకు గైర్హాజరయ్యారు. ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశానికి 388 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 332 మంది మాత్రమే పరీక్ష కు హాజరయ్యారు. మిగిలిన 56 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరు కాలేదు.

## మట్టల ఆదివారం పండగ



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పండుగకు ముందు జరుపుకొ నే మట్టల ఆదివారం ను పుట్టపర్తి మండల పరిధిలోని కర్ణాటక నాగే పల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించారు. కర్ణాటక నాగేపల్లి కింగ్స్ చర్చ్ నందు ఈ మట్టల ఆరాధన ప్రార్థనలు పాస్టర్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాలు జిల్లాలోని అన్ని చర్చలలో ఆదివారం ఘనంగా నిర్వహించార ని ఆయన తెలిపారు. ఈ మట్టల ఆదివారం గురించి భక్తులకు ఆయన వివరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో కింగ్స్ చర్చి నుండి భక్తులు, పిల్లలు మట్టల చేత పట్టుకొని, గ్రామంలోని వీధుల్లో తిరుగుతూ పలువురుకు పండ్లు ను పంచిపెట్టారు. అనంతరం పాస్టర్ సులేమి కింగ్స్ చర్చ్ యూత్ సభ్యులు పాల్గొని కేకు కోసి పంచిపెట్టారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

## అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : గ్యాంబ్లింగ్, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై నిర్మానుష్యమైన ప్రదేశాల లో డ్రోన్ నిఘా ద్వారా అసాంఘిక కార్యక్ర మాలకు అడ్డుకట్ట వేయవచ్చునని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి రత్న ఆమె ఆదేశాలతో ఆదివారం శ్రీ సత్య సాయి జిల్లా పరిధిలోని సోమందేపల్లి మండలంలోని గుడిపల్లి , పుట్టపర్తి మండల శివారు ప్రాంతాల్లోని శివారు ప్రాంతాల్లో నిర్మానుషమైన ప్రదేశాల పై పోలీస్ సిబ్బంది డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా పెట్టారు. బహిరంగంగా మద్యం సేవించడం, గ్యాంబ్లింగ్ ,అసాంఘిక కార్యకలా పాలు నిర్వహణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు,గంజాయి వినియోగించిన వారిపై డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిగా పెట్టే విధంగా, అటవీ ప్రాంతంలో నిర్మాణస్యమైన ప్రాంతాలతో పాటుగా ఆయా పరిసర ప్రదేశాలలో, తోటలు పై డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటుచేశారు. పుట్టపర్తి సమీప ప్రాంతాలలో పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు.

## డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు విజయవంతం చేయండి



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ లో సోమవారం ఉద యం 9 గంటలకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతి వేడుకలను నిర్వహించనున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు తెలియజేశారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అందరు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

## చలివేంద్రం ప్రారంభించిన ఎన్టీఆర్ అభిమానులు




నార్పల,మేజర్ న్యూస్ :నార్పల మండల కేంద్రంలో ఎన్టీఆర్ అభిమానులు తరపున చలివేంద్రం ఏర్పాటు చేశారు. ప్రతి నెల కొనసాగిస్తున్న సేవా కార్యక్రమాలతో పాటు నార్పల క్రాసింగ్ లో చలివేంద్రంను ప్రాంభి చారు. దాదాపుగా 1000 మందికి పైగా మజ్జిగ పంపిణీ చేశారు.రాబోయే కాలంలో ఎన్టీఆర్ ఫ్యాన్స్ సపోర్ట్ తో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎన్టీఆర్ ఫ్యాన్స్ తెలియజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఈషా, సాయి, హర్ష,రాజేష్, ఇస్మాయిల్, బాబాసలాం,వినోద్ చౌదరి,రాఘవ, రాజు, శరత్, పాల్గొన్నారు.

## నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని చింతమాను పల్లి పంచాయతీ, కమ్మవారి పల్లి గ్రామానికి చెందిన నరేంద్ర నాయుడు, ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆదివారం గ్రామాన్ని సందర్శించి మృతుడి భౌతిక కాయం పై పూల మాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు. నివాళులర్పించిన వారిలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు బోయపాటి జగన్మో హన్ చౌదరి, కన్వీనర్ లక్ష్మిరెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# విద్యానిధి జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**– ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన అగళి ఆణిముత్యాలు**

**అగళి మేజర్ న్యూస్:** ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో నిషా డిజైన్స్ పక్కన కాలువపల్లి పరిగి మండలంలోని విద్యానిధి జూనియర్ కళాశాలలో చదువుతున్న అగళి మండలానికి చెందిన ఆణిముత్యాలు ప్రభంజనం సృష్టించారు. అగళి మండలం కసాపురం గ్రామానికి చెందిన రాజన్న నాగరత్న దంపతుల కూతురు పేదింటి బిడ్డ ఆర్. మేఘన సీనియర్ ఎంపీసీ గ్రూపులో 983 మార్కులతో విద్య నిధి కాలేజీ టాపర్ గా నిలిచింది. అదేవిధంగా అగళి మండలం అగళి గ్రామానికి చెందిన హెూటల్ షణ్ముఖ కూతురు మమత జూనియర్ బైపీసీ గ్రూపులో 433 మార్కులతో కాలేజీ టాపర్ గా నిలిచింది. అదేవిధంగా అగళి మండలం అగళి గ్రామానికి చెందిన సూర్య పత్రిక విలేకరి భోజరాజు కూతురు బి. ఉష జూనియర్ బైపీసీ గ్రూపులో 432 మార్కులు పొంది ద్వితీయ శ్రేణి విద్యానిధి కాలేజీ టాపర్ గా నిలిచింది. మరియు అగళి మండలం నందరాజున పల్లి గ్రామానికి చెందిన మహిళ సంఘాల యానిమేటర్ రామన్న కూతురు తేజస్విని సీనియర్ ఎంపీసీ గ్రూపులో 973 మార్కులతో ద్వితీయ శ్రేణి విద్యా



ఆర్. మేఘన 983/1000 ఎంపీసీ.
తేజస్విని 973/1000 బైపిసి.
నేత్రావతి 958/1000 బైపిసి.
ఎస్. మమత 433/440 బైపిసి.
బి.ఉష 432/440 బైపిసి.

నిధి కాలేజీ టాపర్ గా నిలిచింది. అదేవిధంగా అగళి మండలం కోడిపల్లి గ్రామానికి చెందిన ఐకెపి సీసీ కదురప్ప కూతురు కే. నేత్రావతి సీనియర్ ఎంపీసీ గ్రూపులో 958 మార్కులు పొంది 4వ స్థానంలో కాలేజీ టాపర్ గా నిలిచింది. గ్రామీణ ప్రాంతాల నుంచి తమ పిల్లలు చదువుకొని పై చదువులకు విద్యానిధి కాలేజీ ని ఎన్నుకోవడంతో అక్కడ నిష్ణాతులైన అధ్యాపకుల బోధన కారణంగానే తమ పిల్లలు అత్యుత్తమ మార్కులు సాధించ గలిగారని తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### లేపాక్షి మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల కళాశాల

# విద్యార్థికి రాష్ట్రంలోనే మొదటి స్థానం



లేపాక్షి, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ మంచి ఫలితాలలో మా కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించినట్లు ప్రిన్సిపాల్ సుందర్ రాజుగా తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మహాత్మ జ్యోతి బాపూలే గురుకుల కళాశాల యందు లేపాక్షి విద్యార్థి బి.దివాకర్ మొదటి స్థానంలో 984 /1000 ఉన్నారని, మొదటి సంవత్సరంలో 130 మంది విద్యార్థులకు గాను 108 మంది విద్యార్థులు 84 శాతం ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 125 మంది విద్యార్థులకు గాను 124 మంది విద్యార్థులు 99 శాతం తో ఉత్తీర్ణులయ్యారని, విద్యార్థులకు ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందన తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థి తండ్రి సురేష్, తల్లి సరోజ నిరుపేద కుటుంబానికి చెందిన వారిని, దివాకర్ తండ్రి కష్టాన్ని గుర్తించి రాష్ట్రంలోనే మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల కళాశాల యందు మొదటి స్థానంలో ఉన్నాడని తెలిపారు. విద్యార్థి మాట్లాడుతూ నా విజయానికి మా ప్రధాన ఆచార్యులు పి సుందర్ రాజు మా అధ్యాపకులు ఎంతో కష్టపడి నన్ను చదివించారు. కాబట్టి నా విజయానికి మూల కారణం మా ఆధ్యా పకులు..నా తల్లిదండ్రులు అని సగర్వంగా ఉందని వారందరికీ ఎప్పుడూ నేను రుణపడి ఉంటారని తెలిపారు.

## రైతుల ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసం..చోరీ

**– పోలీసులు నిఘా ఉంచాలి**

అమడగూరు, మేజర్ న్యూస్ : మండలంలో రైతులు తమ వ్యవసాయ బోరు బావుల వద్ద ఏర్పాటు చేసిన ట్రాన్స్ పార్మర్లు, స్టాటర్లు గత రెండు నెలలుగా చోరీకి గురవుతున్నాయి. దాంతో రైతులు దిక్కు తోచక ఓ పక్క పెట్టిన పంటలు కు గిట్టుబాటు ధర లేక, మరో ప్రక్క సాగు చేసిన పంటలు తెగుళ్ళ కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతు న్నారు. ఇది ఇలా ఉంటే దొంగలు బెడద కారణంగా వేలకు వేలు ఖర్చుపెట్టి వ్యవసాయ బోర్ల వద్ద ఏర్పాటు చేసుకున్న ట్రాన్స్ఫర్మర్లు, మోటర్, స్టాటర్ లు , పైపులు సైతం దొంగలు చోరీకి పాల్పడుతున్నారు. ఒక్క రైతు తమ వ్యవసాయ బోరు వద్ద ట్రాన్స్ఫర్మర్స్ ఏర్పాటు చేసుకోవడానికి దాదాపు రెండు లక్షల నుంచి 3 లక్షల దాకా ఖర్చు ఇంత ఖర్చు చేసి ట్రాన్స్ఫర్మర్స్ ఏర్పాటు చేసుకుంటే దొంగలు రాత్రికి రాత్రే చోరీలకు గురి కావడంతో రైతులు ఎలా కాపాడుకోవాలో దిక్కుతోచుక సాగు చేసిన పంటలు కాపాడుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలో నిలువురాతిపల్లి, గోపాల్ నాయక్ తండ , ఎర్రగుండ్ల వారిపల్లి, తదితర గ్రామాల్లో నెలరోజుల వ్యవధిలోనే రైతులు వ్యవసాయ బోర్లు వద్ద ఏర్పాటు చేసుకున్న ట్రాన్స్ఫర్మర్లను దొంగలించి వాటిని ధ్వంసం చేసి , అందులో ఉన్న కాపర్ వైర్ ను దొంగలు చోరీకి పాల్పడుతున్నారు. గత కొన్ని రోజులుగా చోరీలకు పాల్పడుతున్న దొంగలను పట్టుకోవడంలో సంబంధిత అధికారులు విఫలమయ్యారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పోలీ సులు రాత్రిపూట నిఘా ఉంచితే చోరీలు అరికట్టవచ్చని మండ ల ప్రజలు కోరుతున్నారు.



## రాత్రి సమయంలో షాపుల్లో దొంగతనాలు



పరిగి మేజర్ న్యూస్: మండల పరిదిలోని కొడిగేనహళ్లి గ్రామ పంచాయతీలో శనివారం రాత్రి మూడు షాపులలో మారుతి నగర్ ఇంటిలో 15చీరలు వరుస దొంగతనాలు జరగడం తో వ్యాపారస్తులు ఆందోళ నకు గురయ్యారు. మూడు షాపులలో ఒకే టీం పడినట్లు 20000నగదు తీసుకొనివెళ్ళిపోయారు అని షాపు యజమానులు తెలిపారు. వ్యాపారస్తుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ఈ వరుస దొంగతనాలపై కూడా సీరియస్‌గా విచారణ చేస్తున్నామని. మండల వ్యాప్తంగా అనుమానంగా ఎవరైన సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ టీచర్ మృతి

**– భర్త, కుమార్తెకు తీవ్ర గాయాలు**



కదిరి, మేజర్ న్యూస్ పుంగనూరు సుగాలి మిట్ట వద్ద ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కదిరి రూరల్ మండ లంలోని బాలప్ప గారి పల్లి లో టీచర్ గా విధులు నిర్వహిస్తున్న శారద (45) అక్కడికక్కడే మృతి చెందారు. మృతురాలి భర్త వెంకటరమణ, ఆమె కుమార్తె కీర్తన వీరి ఇరువురు సైతం తీవ్రంగా గాయపడ్డారు. వీరిని మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం వీరిరువురి ని వెంటనే బెంగళూరు కు మెరుగైన వైద్య చికిత్స కోసం తరలించారు. తీవ్రంగా గాయపడిన వెంకటరమణ అన్నమయ్య జిల్లా ములకలచెరువు సమీపంలోని సోంపల్లి లో స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారు. శారద మృతదేహాన్ని మదనపల్లి ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. పుంగనూరు సుగాలి మిట్ట వద్ద వేగంగా దూసుకొచ్చిన లారీ కారును ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగింది. కాగా ఉపాధ్యాయు రాలు మృతి పై పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వాలీబాల్ టోర్నమెంట్

# విజేతగా అనంతపురం జట్టు..

### – ఫైనల్ మ్యాచ్లో పశ్చిమగోదావరిపై ఘన విజయం

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్లో కేసాని రామక్రిష్ణ సారాధ్యంలో అనంతపురం జట్టు విజయం సాధించింది. ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉప్పలగుప్తం మండలం సూరసేన యానాం గ్రామంలో రెండు రోజుల పాటు నిర్వహించిన "డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మెమోరియల్ బీచ్ వాలీబాల్ టోర్నమెంట్" విజేతలకు ఆదివారం ఉదయం బహుమతి ప్రదానం నిర్వహించారు. టోర్నమెంట్ లో 13 జిల్లాల జట్లు పోటీలో పాల్గొన్నాయి. శనివారం జరిగిన లీగ్ మ్యాచ్లో వైజాగ్ జట్టుతో 10-20తో ,క్వార్టర్ ఫైనల్ లో నెల్లూరు తో 7-20 తో విజయం సాధించింది. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్లో పశ్చిమగోదావరి తో అనంతపురం తలపడగా 5-20తో అనంత పురం జట్టు ఘన విజయం సాధించింది. ఫైనల్ మ్యాచ్లో గెలిచిన విజేతలకు బహుమతులు పంపిణీ కు ముఖ్యఅతిథిగా అమలాపురం ఎమ్మెల్యే ఆనంద్ రావు మాట్లాడుతూ పని చేసే జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్స్, హెల్త్ కార్డ్స్ ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని చెప్పారు.విజేతగా నిలిచిన అనంతపురం, రన్నర్ తూర్పుగోదావరి, 3వ స్థానం



లో నిలిచిన నెల్లూరు జిల్లా జట్లకు ఎమ్మెల్యే ఆనందరావు షీల్డులు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ భవిష్యత్ లో నిర్వహించే కార్యక్రమాలకు కూడా తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే ఆనందరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియే షన్ అధ్యక్షులు ఓబులం ప్రసాద్, ప్రచార కార్యదర్శి తలారి నాగలింగ స్వామి, జల పంపిణీ కమిటీ చైర్మన్ దంగేటి చిట్టిబాబు, జనసేన నాయకులుపల చోళ్ళపద్మనాభం, తెలుగురాష్ట్రం ఎడిటర్ అయితా బత్తుల రాజశేఖర్, కోనసీమ వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి మూర్తి, టిడిపి మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు, పిఈటీలు ఫణి శివకుమార్, సీతారామారావు, తదితరులు పాల్గొన్నారు.

మహిళా జర్నలిస్టులు స్వప్న, దేవి యాంకరింగ్ ఆకట్టుకుంది.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

## ఏపీ వెనుకబడిన ప్రాంతాల

# అభివృద్ధిపై రౌండ్ టేబుల్ సమావేశం

హిందూపురం మేజర్ న్యూస్:- స్థానిక పట్టణంలోని అంబేద్కర్ భవనం నందు జరిగిన ఏపీ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం కు అధ్యక్షులుగా ఏ. శ్రీనివాసులు, కేవీ శంకరయ్య అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాల తో పాటు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు బి నారాయణ, ఉపాధ్యక్షుడు కేవీ రమణ, జిల్లా అధ్యక్షులు గంటల నారాయణరెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో ప్రధాన అంశంగా రాయలసీమ ప్రాంతం తో పాటు నెల్లూరు ,ప్రకాశం, శ్రీకాకుళం లాంటి ప్రాంతాల్లో కూడా చాలా మండలాల్లో గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యను కూడా పరిష్కరించలేని పరిస్థితి ఆంధ్ర ప్రదేశ్ లో ఉంది .ప్రభుత్వాలు యొక్క పనితీరు ఏపీ అంటే అమరావతి, పోలవరం ,హైవే రోడ్స్ వీటి చుట్టూ తిప్పుతూ రాష్ట్ర ప్రజల్ని మోసగిస్తున్నటువంటి ప్రభుత్వాలు స్పందించే విధంగా ఒత్తిడి తీసుకురావాలని, ఇందుకు సంబంధించి అన్ని ప్రాంతాలలో ప్రజలు రైతులు కూడగట్టి పెద్ద ఎత్తున



ఉద్యమ రూపం దాల్చాలని పాల్గొన్న నాయకులు మాట్లాడటం జరిగింది. ఇందులో ప్రధానంగా పూర్తిగా వెనుకబడిన ప్రాంతం రాయలసీమ కాబట్టి రాయలసీమలో ఉన్న ప్రాజెక్టు అన్ని పూర్తి చేసే విధంగా బడ్జెట్లో కేటాయించాలని, కేటాయింపు తో పాటు ఆ బడ్జెట్ విడుదల చేసి ప్రాజెక్టు పనులను ప్రారంభించాలని ప్రాజెక్టులతో పాటు పిల్ల కాలువలు, పొలాల పంటలకు కాలువలు ఏర్పాటు చేయాలని ప్రధాన అంశంగా చర్చించటం జరిగింది. వీటితోపాటు హంద్రీనీవా కాలువ వెడల్పు చేయాలని ఈ ప్రాంతంలో రిజర్వులు ఏర్పాటు చేయాలని వంద టీఎంసీలు నీళ్లు ఈ ప్రాంతాలకు వచ్చే విధంగా పోరాడాలని సమావేశంలో నాయకులందరూ మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దీపికా, కాంగ్రెస్ పార్టీ శ్యామ్ కిరణ్, బీఎస్పీ పార్టీ శ్రీరాములు, ఎంఐఎం పార్టీ మున్న ,జలసాధన సమితి గంగిరెడ్డి, జై భీమ్ రావు భారత్ పార్టీ ఊటుకూరు నాగరాజు, సిపిఐ శివప్ప, ఎంఎస్ఎఫ్ రవికుమార్ ,దళిత సమైక్య నాయకులు నారాయణ, బీసీ సంక్షేమ సంఘం శివప్రసాద్, నాయి బ్రాహ్మణ సంఘం నాగేంద్ర ప్రసాద్, పట్టు రైతు సంఘం సిద్ధారెడ్డి, ఎరుకల హక్కుల పోరాట సంఘం వెంకటేష్ జిల్లా నాయకులు సి శ్రీరాముల, సాకే ఆదినారాయణ, ఇర్ఫాన్ వై ఆర్ కృష్ణ ,ఆనంద, రంగారెడ్డి సెల్ఫోన్ అసోసియేషన్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.

కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి

## కేజీబీవీలో వంద శాతం ఉత్తీర్ణత



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల లో ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎస్ఓ శిరీష తెలిపారు. కేజీబీవీ పాఠశాలలో ద్వితీయ సంవత్సరంలో ఎం.ఈ. సి గ్రూపు లో కే.శృతి 738 జీ. అంజలి 681 మార్కులు సాధిం చారని, మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపు నందు వై. భావన 370, టి. హేమ 367 మార్కు లతో మొదటి రెండు స్థానాలు పొందార న్నారు. మంచి మార్కుల తో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ యులకు ఉపాధ్య బృందంతో పాటు పలువురు అభినందించారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



హిందూపురం మేజర్ న్యూస్: – గత నెల 29 వ తారీఖున దురదృష్టవశాత్తు తూము కుంట పారిశ్రామిక వాడలో ని రోల్ వెల్ అను పరిశ్రమలో పనిచేయు కర్ణాటక రాష్ట్రం గౌరీ బిదనూరు తాలూకా చిక్క కురుగోడు గ్రామానికి చెందినటువంటి పర్మినెంట్ కార్మికుడు మూర్తి రైలు ప్రమాదం లో మరణించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకులు వారి కుటుంబానికి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూర్తి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కార్మికుడు కుటుంబానికి ఎల్లవేళలా మా కార్మిక సంఘం మద్దతుగా ఉంటుందని తెలియజేయడం జరిగింది. కార్యక్రమం లో ఓపిడిఆర్ శ్రీనివాసులుగారు, రోల్వేల్ కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు రవికుమార్, తూమకుంటపారిశ్రామిక వాడ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు పి బాబు, కార్మిక నాయకులు రమేష్, శ్రీరామప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా అంబేద్కర్ గురుకుల పాఠశాలల ప్రవేశ పరీక్ష

### – ఐదవ తరగతి ప్రవేశ పరీక్షకు 6972 మంది హాజరు

### – ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర ప్రవేశ పరీక్షకు 4099 మంది హాజరు

### – ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ కే జయలక్ష్మి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఉమ్మడి అనంతపురం జిల్లాలోని బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 2025బి 26 విద్యా సంవత్సరానికి ఐదవ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు ప్రవేశ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగిందని ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ కె. జయలక్ష్మి తెలియ జేశారు. ఉమ్మడి జిల్లాలోని బీ.పప్పూరు, కొర్రపాడు, కురుగుంట పాఠశాల, కాలేజీ లో జరిగిన ప్రవేశ పరీక్షను విజయవాడ నుండి విచ్చేసిన పర్యవేక్షకులు క్లారెన్స్ రాజు పరిశీలించారు. కురుకుంట జూనియర్ కాలేజ్, తిమ్మాపురం, అమలాపురం, నల్లమల పాఠశాలలో జరిగిన ప్రవేశ పరీక్షను జిల్లా కోఆర్డినేటర్ కే జయలక్ష్మి పరిశీలించి ఉపాధ్యాయులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. 5వ తరగతి ప్రవేశాలకు మొత్తం 7595 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా ప్రవేశ పరీక్షకు 6,972 మంది పరీక్ష హాజరయ్యారని, 625 గైర్హాజరు అయ్యారని కోఆర్డినేటర్ తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు 4945 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 4099 మంది హాజరయ్యారని, 847 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని కోఆర్డినేటర్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

**– మృతులకు 20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి**

**–శ్రీ సత్య సాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్**



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా పరిగి మండలం ధనాపురం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం బాధాకరమని మృతుని కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని శ్రీ సత్య సాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేస్తూ ఈ రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం కాగా,మరో 7 మందికి తీవ్ర గాయాలయ్యాయి అన్నారు. మృతి చెందిన వారిలో దొడగట్టకు చెందిన. అలివేలమ్మ, ఆది లక్ష్మమ్మ, , నరసమ్మ లుగా పోలీసులు గుర్తించారన్నారు.హిందూపురం మండలం కొటిపి చౌడేశ్వరి ఆలయానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో కొడికొండ – సిరా 544 జాతీయ రహదారిలో ప్రమాదం జరగడం బాధాకరమన్నారు.మృతుల కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలన్నారు. ఒక్కో కుటుంబానికి 20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు.మృతుల కుటుంబాలకు సిపిఐ తరఫున ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామన్నారు.

## పిడిఎస్ యు సంఘంలో చేరిన విద్యార్థి సంఘం నాయకులు బాబావలి

**– కండువా వేసి ఆహ్వానించిన రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్**




హిందూపురం మేజర్ న్యూస్ : పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆదివారం పి డి ఎస్ యు (ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం) సంగం విస్తృతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్ ఆధ్వర్యంలో విద్యార్థి సంఘం నాయకులు బాబా వలి తో పాటు విద్యార్థులు పిడిఎస్యు విద్యార్థి సంఘం లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ జాజి రెడ్డి ఆశయ సాధన కోసం పనిచేస్తూ దేశంలో అందరికీ ఉచిత విద్యా ప్రభుత్వమే కల్పించాలని దానితోపాటు శాస్త్రీయమైన విద్యా విధానం కోసం,విద్యా ప్రైవేటీకరణ కు కార్పొరేటికరణకు కాషాయత కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పోరాటం నిర్వహిస్తామని, హిందూపురం పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ జూనియర్ కళాశాల , ఉర్దూ జూనియర్ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వ గర్ల్స్ కళాశాల హాస్టల్స్కు సొల్లు భవనాలు ఏర్పాటుకు పోరాటం నిర్వహిస్తామని ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. హిందూపురం డివిజన్ నుంచి పి డి ఎస్ యు సంఘంలో జై చంద్ర ,అజయ్, సంతోష్, నరేష్ ,రాజు, భగత్, హసేన్, నందీష్, నరేష్ తదితర సభ్యులు చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఉమేష్ నాయక్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతిని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలోనూ నిర్వహించాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని సోమవారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ నిర్వహించాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ( ఎం ఎస్ ఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అంబేద్కర్ మహోన్నత రాజ్యాంగాన్ని దేశానికి అందించారని, ఆ రాజ్యాంగం వల్లే నేడు దేశంలోని ప్రజలు ఆయా కులాలు వారిగా రిజర్వేషన్లు, సంక్షేమ ఫలాలు పొందుతున్నారని, అనేకమంది ప్రభుత్వ ఉద్యోగులుగా, అధికారులుగా ఉద్యోగాలు పొందారని గుర్తు చేశారు.అలాంటి మాయనీయుడి జయంతిని ప్రతి ఒక్కరు స్మరించుకొని.. ఘన నివాళు లర్పించాలని తెలియజేశారు.



# వక్ఫ్‌బోర్డు సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

**– అనంతపురంలో భారీ ర్యాలీ**




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని ఎటువంటి పరిస్థితుల్లోనూ పూర్తిగా ఉపసంహరించుకోవాలని ఆదివారం అనంతపురం నగరంలో యునైటెడ్ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీ అత్యంత వైభవంగా కొనసాగింది. నగరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి సప్తగిరి సర్కిల్ వరకు టవర్ క్లాక్ మీదుగా జన సందోహం మధ్య ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ముక్తకంఠంతో ప్రజలు ముస్లింలు మానవతావాదులు ప్రజాస్వామ్యవాదులు రాజ్యాంగ పరిరక్షకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అత్యంత విజయవంతంగా కొనసాగింది. వారంతా ముక్తకంఠంతో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ చట్టాన్ని ఎలాంటి పరిస్థితుల్లోనూ పూర్తిగా ఉపసంహరించుకోవాలనికోరారు. తమ ఆస్తులను పరిరక్షించే బాధ్యతను ఇతరులపై వేయడం ఏమిటని ప్రశ్నించారు. నేడు జరిగిన ఈ ర్యాలీలో యునైటెడ్ జేఏసీ ఆధ్వర్యంలో పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్త కృషి ఉందని వారు కొనియాడారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలను తెలియజేశారు. యునైటెడ్ జేఏసీ ఏర్పాటు అయిన తరువాత ఈనెల మూడవ తేదీ నుంచి పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలను నిర్వహించడమే కాకుండా ఈ చట్టం అమలు అయిన తర్వాత ఏర్పడే అనేక ఆటంకాలు ఇబ్బందుల గురించి వివరిస్తూ కార్యక్రమాన్ని అత్యంత విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని తెలియజేశారు. ఇందులో భాగంగానే రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పే రోజు ఆసన్నమైందని వారు స్పష్టం చేశారు. వారిని భూగర్భంలో కలిపే రోజులు దగ్గర పడ్డాయని వారికి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ముస్లిం సమాజంపై ప్రజాస్వామ్యవాదులపై అనేక ఇబ్బందులకు గురి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందని తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముస్లింల హక్కులను కాలరాసే హక్కును ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి ఎవరు అందించారని వారు ప్రశ్నించారు. కేవలం తమ స్వార్థ ప్రయోజనాలతో ముస్లింల వద్ద ఉన్న లక్షల ఎకరాలను కాజేసే ప్రయత్నంలోనే వక్ఫ్ చట్టాన్ని తీసుకువచ్చి వారి భూములపై వీరు పెత్తనం చెలాయించేందుకు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. వారి కుట్రలను తిప్పి కొట్టేందుకు నిదర్శనమే అనంతపురంలో నేడు నిర్వహించిన ఈ కార్యక్రమం అత్యంత విజయవంతంగా కొనసాగిందని వారు స్పష్టం చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి సప్తగిరి సర్కిల్ వరకు అశేష జన సందోహం మధ్య ర్యాలీ కొనసాగిందని వారు స్పష్టం చేశారు. అనంతరం సప్తగిరి సర్కిల్ లో ఈ చట్టం ద్వారా ఏర్పడే అనేక ఇబ్బందుల గురించి వివరిస్తూ కేంద్ర ప్రభుత్వం కేవలం కక్ష సాధింపు చర్యలలో భాగంగానే ఇలాంటి వ్యవహారాలకు పాల్పడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో త్రిపుల్ తలాక్, హిజాబ్, వారు తినే ఆహారం నుంచి ధరించే బట్టల వరకు కూడా వారి మత సాంప్రదాయాలను భంగం కలిగించే విధంగా వ్యవహరించడం కూటమి ప్రభుత్వం చేస్తున్న అనేక ప్రధాన తప్పిదామని దీనిని తిప్పికొట్టేందుకు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని అత్యంత విజయవంతం చేశారని వారు స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టాన్ని వెనక్కి తీసుకోకపోతే మరిన్ని ఉద్యమాలకు శ్రీకారం చుడతామని ఇది ఆరంభం మాత్రమే అంతం కాదనే అంశాన్ని గుర్తుంచుకొని వెనక్కు తగ్గాలని వారు సూచించారు. భవిష్యత్తు కార్య చరణను ప్రకటించి రోజువారీగా తమ నిరసనలను పూర్తిస్థాయిలో నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. గ్రామస్థాయి నుంచి రాజధాని స్థాయి వరకు కూడా తమ పోరాటం ఆగదని వారు స్పష్టం చేశారు. రానున్న కాలంలో ఈ వ్యవహారం మరింత ఉధృతంగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు కూడా భాగస్వామ్యం అయినందుకు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ జేఏసీ కన్వీనర్ జాఫర్, నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం, ఏకేఎస్ ఫయాజ్, నదీమ్, కాగజ్ ఘర్ రిజ్వాన్, కాంగ్రెస్ పార్టీ మధుసూదన్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, వేముల నదీమ్, నూర్ మొహమ్మద్, ఖాజా, గోల్డ్ భాష, తాజుద్దీన్, ఐఎంఎం భాష, జాకీర్ హుస్సేన్, అల్లిపీరా, ఖాజా గుల్జర్ పెట్, సైఫుల్ల బేగ్, రహంతుల్లా, యాసీర్, ఇంగ్లీష్ ఛానల్ జాకీర్, జక్రియా, జావీద్, షమీ, అలీ, మసూద్, నియాజ్ అహమ్మద్, ఉమర్ టిప్పు, సుల్తాన్, సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓ నల్లప్ప, తబ్లిక్ జమాత్, సున్ని జమాత్, సిపిఐ జగదీష్, ఎస్సీ ఎస్టీ ప్రజా సంఘాల నాయకులు, సాకే హరి, ఇండ్ల ప్రభాకర్ రెడ్డి, చామలూరు రాజగోపాల్, అబుల్ తనీషా, హారూన్ రషీద్, సూఫీ ఖాజా పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గాస్పల్ హాల్ అసెంబ్లీ చర్చి నుండి జిహెచ్ ఫిలిప్, రిటైర్డ్ ఎంఈఓ బహిష్కరణ..



అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : గాస్పల్ హాల్ అసెంబ్లీ చర్చి నుండి జిహెచ్ ఫిలిప్, రిటైర్డ్ ఎంఈఓ విజయ్ కుమార్ లను బహిష్కరించారు. స్థానిక గాస్పల్ హాల్ అసెంబ్లీ చర్చ్ లో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘ పెద్దగా ఉన్న జిహెచ్ ఫిలిప్, రిటైర్డ్ ఎంఈఓ విజయ్ కుమార్ అనేక అక్రమాలకు పాల్పడడంతో ఇద్దరినీ బహిష్కరిస్తున్నట్లు స్థానిక సంఘ సంఘ కాపరి టిపి వరప్రసాద్ రెడ్డి, సంఘ పెద్దలు ఆదినారాయణ, ఆసాఫ్ హేరాల్డ్, దేవవరం, సంఘ సభ్యులు కాంతి ఐజక్ అరోరా,రూబేన్, కాంతి జాన్ వెస్లీ, ప్రసాద్, సంఘ సభ్యులు విలేకరుల సమావేశంలో తెలియజేశారు. సహోదరుడు జిహెచ్ ఫిలిప్ నిరంకుశ ధోరణిలో తోటి సంఘ పెద్దలను పక్కనపెట్టి తన ఇష్టం వచ్చినట్లు చర్చి యొక్క డబ్బులను పక్కదోవ పట్టించి లెక్కలు చూపకుండా చర్చి డబ్బులు వాడుకున్నట్లు స్థానిక సంఘ పెద్దలు తెలియజేశారు. గాస్పల్ హాల్ అసెంబ్లీ స్థాపింపబడినప్పటి నుండి కోర్ట్ రోడ్లో గల ఆంధ్ర బ్యాంకు లో బ్యాంకు ఖాతాను ప్రారంభించారు. అయితే జిహెచ్ ఫిలిప్ ఆంధ్రా బ్యాంకులో గల చర్చి బ్యాంకు ఖాతాను తన ఇంటి దగ్గరలో జేఎన్టీయూ వద్ద ఉన్న ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకుకు మార్చుకోవడం జరిగింది. తర్వాత సంఘ పెద్దలు అందరూ ఆ బ్యాంకు ఖాతాను చర్చి దగ్గరలో ఉన్న ఆంధ్ర బ్యాంకు లోకి తిరిగి మార్చవలసిందిగా ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు వారిని కోరడం జరిగింది. అయితే జెఎన్టియు వద్ద గల ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో జిహెచ్ ఫిలిప్ కొత్త బ్యాంకు ఖాతాను ప్రారంభించి పాత బ్యాంకు ఖాతాలోని నగదును కొత్తగా ప్రారంభించిన బ్యాంకు ఖాతాలో దాదాపు 40 లక్షలు ఫిక్స్ డిపాజిట్స్ చేసుకున్నారు. తిరిగి చర్చి వారందరూ ఈ డిపాజిట్లు విషయం తెలుసుకుని కోర్టు రోడ్డులోగల ఆంధ్ర బ్యాంకుకు ఆ నగదును ట్రాన్స్ఫర్ చేయాలని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు వారికి లేక ఇవ్వడం జరిగింది. అయితే ఇంతవరకు ఆ నగదును ఆంధ్ర బ్యాంకులో ట్రాన్స్ఫర్ కాకుండా జిహెచ్ ఫిలిప్ ఆ బ్యాంక్ మేనేజర్ తో కుమ్మక్కై నగదు ట్రాన్స్ఫర్ కాకుండా ఆపారు. అంతేకాకుండా సంఘ పెద్దలకు నగదు వివరాలను తెలుపకుండా తన ఇష్టానుసారం చర్చి యొక్క మీటింగ్స్ హాజరు కాకుండా బ్యాంకు లావాదేవీలు చర్చికి తెలుపకుండా ప్రవర్తిస్తున్న కారణంగా సంఘ పెద్దలందరూ గట్టిగా అడగడంతో తను చర్చికి రాకుండా వేరే చర్చ్ ప్రారంభించి గాస్పల్ హాల్ అసెంబ్లీకు చెందిన నగదును తను తీసుకొని వెళ్ళిపోయారు అన్నారు. ఆర్థిక సంవత్సరం కూడా పూర్తి కావడంతో నేడు సంఘ పెద్దలందరూ జిహెచ్ ఫిలిప్ ను బహిష్కరిస్తున్నట్లు ఈ విలేకరుల సమావేశంలో ప్రకటించారు. అంతేకాకుండా జిహెచ్ ఫిలిప్ గాస్పల్ అసెంబ్లీ పేరుతో తన ఇంటి అడ్రస్ పెట్టుకొని సొసైటీ స్థాపించారు. తర్వాత నేటి వరకు ఎటువంటి కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయకుండా తనకు సంబంధించిన వారిని ఆ కమిటీలో వేసుకొని గాస్పల్ అసెంబ్లీ సొసైటీ నాదే అని చెప్పుకుంటూ ఫారిన్ ఫండ్స్ కూడా వసూలు చేస్తున్నాడని మా దృష్టికి వచ్చిందన్నారు. కావున సంఘం అందరూ కలిసి జిహెచ్ పిలుపును గాస్పల్ హాల్ అసెంబ్లీ సంఘం నుండి బహిష్కరిస్తున్నట్లు ఏకగ్రీవంగా తీర్మానించారు. తదుపరి ఈ బ్యాంకు నగదుకు సంబంధించిన త్వరలోనే చట్టపరంగా ముందుకు వెళ్తామని సంఘ పెద్దలు, సంఘ సభ్యులు తెలిపారు.